Regd. No. HNL 18. 12 పేజీలు 75 పైసలు 4-2-1983

Grams: XEROX
జెరాక్స్ (ఫొటోస్టాట్)
ఫొటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు
రేడియో దయాగ్రాములకు కాపీలు
తీసి ఇవ్వబడును
Rtn. డి. వి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone: 3649

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

రాజేశ్వరి స్టీల్స్
హోల్ సేల్ ఇనుప వ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పాతపోస్టాఫీసురోడ్డు-లీలామహల్ ప్రక్కన
నెల్లూరు - 1
ఫోన్: Off: 3732 Res: 4214
Off: 5108 Res: 4967
మానవద్ద బార్‌స్టీల్స్, ఆంగ్లేరులు,
రౌండ్స్ సిమెంటు హోల్ సేల్‌గా
సరసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

# ఏమిచేయనున్నాడో స్వామి!

★ ఇం. కాం. కు సారధ్యం వహిస్తాడా?
★ పార్టీనిచీలుస్తాడా?
★ ఎన్. టి. ఆర్. తో షరీకవుతాడా?
★ కొత్తగా పార్టీని స్థాపిస్తాడా?

అన్నీ వదిలి పవారు గవర్నరు పదవిలో విశ్రాంతిగా నిశ్చింతగా పదివుంటారుకాని: వరికలవేసే వ్యూహం, రాజకీయాల ఆకాంక్షలు, వ్యక్తిగతమైన బలం, మాటపాగే పలుకుబడి, విశ్వాస పూరితులైన అనచరబృందం, నాయకత్వపుటిమా కలిగిన డాక్టరు చెన్నారెడ్డి వంటివారు అలంగారు పంజరంలో ఎట్లా యిమడగలుగుతారు? అందుకనే ఆయన గవర్నరుఅయిన తొమ్మిది మాసాలకే స్వేచ్ఛను పొందారు. గవర్నరు పదవికి రాజీనామా చేశారు; వారంరోజుల్లో ఇంటికి చేరుకుంటారు

అందువల్ల అందరిదృష్టి ఆయన మీదనే కేంద్రీకృతమైవుంది. ఏమిచేయబోతాడోస్వామి అని అందరూ నేయిక్కళ్లతో గమనిస్తున్నారు. ఆయన అటువంటి అసాధ్యుడుకాబట్టి అందరికీ భయం. కొందరు రాజకీయనాయకులు బయటపడలేని ప్రమాదం. పూర్వం కాసువెంకటరావును ఇష్టం



లేకున్నా మంత్రివర్గాల్లోకి తీసుకున్నారు; బయటవుంటే ఏమిచిచ్చులు పెడతాడోనని! చెన్నారెడ్డిగారన్నా అటువంటి భయమే వుంది. ఆయన నిప్పురవ్వలగు!

ఇంతకూ చెన్నారెడ్డిగారి భవిష్యత్ కార్యక్రమమేమిటి? రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్‌కు నాయకత్వం వహిస్తారా? కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. లను చీల్చి తనవర్గమంటూ ఒకదాన్ని ఏర్పరుస్తారా? ఎన్టీ రామారావుతో ఏదోఒకవిధమైన అవగాహన కొస్తారా? అదీకాకుంటే స్వంతపార్టీ పేరైనా పెట్టుకొంటారా? 1978 ఎన్నికలకు ముందు ఏపార్టీలో చేరాలా అనే సంఘర్షణలో వుండి, జనతాలో చేరాలని దాదాపు నిర్ణయించుకొని, హఠాత్తుగా బుద్ధిమార్చుకొని ఇందిరాకాంగ్రెస్‌లో చేరిన వాడు డాక్టర్ చెన్నారెడ్డి. ఇప్పుడుకూడా తొందరపడబోడు; అన్నివిధాల పరిశీలన చేసి నిదానంగా ఒకనిర్ణయం తీసుకోటారు. ఆయన్నుగూర్చి రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ఇది.

ఇందిరాగాంధీ అంటే చెన్నారెడ్డి మండిపోతున్నారు. ముఖ్యమంత్రిగా వైదొలగినప్పటినుంచి ఆమె అంటే ఆయనలో విముఖభావం తీవ్రంగా ఏర్పడి వట్టుంది. కేంద్రంలో మంత్రిత్వాన్ని ఆశించారు; అది రాలేదు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులను మార్చేటప్పుడు ప్రధాని తనసలహా తీసుకోలేదు; సంప్రదించినా తన సూచనలను ఖాతరుచేయలేదు. పార్టీ ఓడిపోయినతర్వాత నాయకత్వం విషయంలోనైనా తనతోమాట్లాడలేదు. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఒక 'శక్తి'గా తనను ఆమెను గుర్తించనేలేదు. ఇటువంటి అసంతృప్తులు ఆయనలో ఇంక ఎన్నివున్నాయో తెలియదు. ఇందిరాగాంధీమీద ఆయనకు పత్త అసంతృప్తి కాదు, ఆగ్రహమేవుంది. అటువంటిపరిస్థితుల్లో ఆయన ఇందిరాకాంగ్రెస్‌ను కనిపెట్టుకొని వుంటారా?

కాని రాష్ట్రంలో కాంగ్రెస్ పతనమైపోయిన ఈ ప్రత్యేకపరిస్థితుల్లో పార్టీకి

—తరువాయి 12 వ పేజీ

జమీన్ రైతు
సాయం దినపత్రిక

మీరు విన్నారా?
మీరు చూచారా?
మీరు చదివారా?

'జమీన్ రైతు' దిన పత్రికగాకూడా వెలువడుతూంది.
ప్రతిరోజూ సాయంకాలం వెలువడే ఈ పత్రికలో

ఏ రోజు వార్తలు ఆ రోజునే!

వార్తలు
వార్తలు
వార్తలు
అన్నీ
వార్తలే

వెల :
పావలాయే!

జిల్లాలో ప్రతిరోజూ జరిగే సంఘటనలు, సమస్యలు- వాటి వెనుకవున్న విశేషాలు- జిల్లా రాజకీయాల రహస్యాలు- రసవత్తరమైన వైనాలు - రాష్ట్ర రాజకీయాల తెరమరుగు వ్యవహారాల ప్రత్యేక వార్తలు .... అన్నీ వేడివేడివార్తలే!

పది కాపీలకు తక్కువకాకుండా తెప్పించుకోగలిగిన ప్రతి గ్రామానికి ప్రతి సాయంకాలం బస్సుల్లో పత్రికలు పంపగలం. డిపాజిట్టు చెల్లించగలవారే ఏజన్సీకి అర్హులు. వెంటనే మమ్మల్ని సంప్రదించండి.

## మాటః చేరి

# రాయప్రోలు స్మారకంగా పరిశోధనా కేంద్రం

మరణించిన తర్వాతకూడా జీవించిన వాడు డాక్టర్ రాయప్రోలు సుబ్రహ్మణ్యం. ఆయన 1981 నవంబరు 30 తేదీన హఠాత్తుగా, అకాలంగా కన్నుమూశారు. సరిగ్గా ఏడాదికి ఆయన పేర గుంటూరులో ఒక చరిత్ర పరిశోధనా సంస్థ- Rayaprolu Subrahmanyam Research Centre- ఏర్పడింది.

పురావస్తుపరిశోధనలో 'అతనికతనేసాటి' అని పేరుపొందిన డాక్టర్ ఆర్.ఎస్. స్మృతిని శాశ్వతంచేయడానికి ఆయన మిత్రులు, అభిమానులు, శిష్యకోటి కలిసి తలపెట్టిన మంచిపని ఇది. ఆంధ్ర ప్రాంతంలోనేకాదు, దేశం మొత్తమ్మీదకూడా ఆర్కియాలజిస్టుగా ఆర్.ఎస్. కున్న పేరు ప్రతిష్ఠలను దృష్టిలోపెట్టుకుంటే, ఇది

—కొరవ 12 పేజీలో

## వేదసంస్కృత పాఠశాల, నెల్లూరు
## భూముల - వేలం ప్రకటన

నెల్లూరు టౌను, మూలాపేట, వేదసంస్కృత పాఠశాల యొక్క హక్కు అనుభవములోవున్నటువంటి ఈ క్రింది సమోదువరివి సాగుకు నీర్తైనమాగాణి భూములను కమీషనరు ఆఫ్ ఎండోమెంట్సు హైదరాబాద్‌వారు అనుమతితోటి (Endowments Commissioner, Hyd. No. D. Dis. C 1/7621/75-10 Dt 24-11-75) బహిరంగముగా ఈ క్రింద సమోదువరివి తేదీలప్రకారము అసిస్టెంటు కమీషనరు ఎండోమెంట్సు నెల్లూరువారి సమక్షమున వేలము వేయబడును. పాట పాడదలచినవారు ఈ క్రింది షరతులకు లోబడి పాటలో పాల్గొనవలయును.

| నెం. | గ్రామము పేరు | పట్టా నెం. | సర్వే నెం. | విస్తీర్ణం యి.సెం. | వేలము వేయ బడు స్థలము | వేలము తేది |
|---|---|---|---|---|---|---|
| 1. | నెల్లూరు తాలూకా సర్వేపల్లి బిట్ IV | 460 | 404 | 1-29 | సర్వేపల్లి | 27-2-83 |
| | | 460 | 405/బి | 1-86 | ఎలి. స్కూలు | 4 గం. |
| | విడిగుంటపాళెం | 457 | 405/ఎ | 0-80 | | |
| 2. | -డిటో- | 460 | 368, 880 | 1-46 | డిటో | డిటో |

### -వేలం షరతులు-

1) పాట పెట్టదలచుకున్న వారు యాలం అధికారివద్ద ఎకరము 1-కి రూ 500లు డిపాజిట్‌చేసి పాటలో పాల్గొనవలయును.

2) హెచ్చుపాటదారుని డిపాజిట్‌తప్ప మిగిలిన పాటదార్ల (ఆశావహుల) యొక్క డిపాజిట్‌లు పాట అయిన తక్షణమే వాపసు ఇవ్వబడును.

3) హెచ్చుపాటదారు పాడిన మొత్తములో 3-వ వంతు తక్షణమే చెల్లించి రశీదు పొందవలెను.

4) పదరు ⅓ వంతు మొత్తముకో అతడు చెల్లించిన డిపాజిట్ మినహాయించి మిగతా మొత్తమును చెల్లించవలెను.

5) పాటపాడిన మొత్తములో మిగతా 2/3 వంతు హైదరాబాదు ఎండోమెంటు కమీషనరువారి ఆమోదము వచ్చినదని తెలియజేసిన వారంరోజుల లోగా కళాశాల సెక్రెటరీగారివద్ద చెల్లించి రశీదు పొందవలెను.

6) పాట తెగినతోడనే హెచ్చుపాటదారు పైన పేర్కొన్న ప్రకారం పాట మొత్తంలో 1/3 వంతు కట్టనియెడల అతడు చెల్లించిన డిపాజిట్ కళాశాలకు ఫర్ఫీట్ చేయబడును. తిరిగి పాటపెట్టి ఆ పాటలో నష్టము వచ్చినయెడల పదరు నష్టమును మొదటి హెచ్చుపాటదారుని వద్దనుండి వసూలుచేయబడును.

7) కమీషనరుగారు పాట ఖాయముచేసినట్లు ఉత్తర్వును పాటదారులకు తెలియజేసిన వారంరోజులలోగా పూర్తిమొత్తముకట్టి హెచ్చుపాటదారు తన స్వంతఖర్చులతో రిజిష్టరు చేసుకొనవలయును. అట్లు చేసుకొనని యెడల పాట రోజున కట్టిన 1/3 వంతు సైకము ఫర్ఫీట్ చేయబడును. తిరిగి పదరభూమి యేలముపాట పెట్టబడును. పదరుపాటలో కళాశాలకు నష్టము వచ్చినయెడల యావత్తు నష్టమును హెచ్చుపాటదారునివద్దనుండి వసూలుచేయబడును.

8) ఏకారణముచేతనైననుగాని, ఏవిధమైనకారణమును చెప్పకుండగనే పాట విరమింపజేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని లేక హెచ్చుపాటదారుని యొక్క పాటగాక ఇతరపాటను ఆమోదించుటకుగాని సర్వహక్కులు వర్కింగ్ కమిటీ వారికి గలవు.

9) ఈ పాటను హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరుగారి ఆమోదము నకు లోబడి ఖాయముచేయబడును.

10) ఏకారణముచేతనైనా పాటను ఎండోమెంట్సు కమీషనరువారు ఆమోదించనియెడల హెచ్చుపాటదారు పాటరోజున కట్టిన మొత్తమును వడ్డీలేకుండా వాపసు చేయబడును.

11) వేలముపాటపెట్టు భూముల విషయము, వివరములు పాటపాడదలచు కొనువారు వేదసంస్కృత కళాశాల, మూలాపేటవారి ఆఫీసునందు చూడవచ్చును.

12) తదితర షరతులు ఏమైన పాట కాలములో తెలుపబడును.

13) పాట షరతులలో కొన్నింటినిగాని, అన్నిగాని మార్పుచేయుటకు క్రొత్త షరతులు చేర్చుటకు సెక్రటరీగారికి అధికారము గలదు.

**పి. జానకిరామయ్య- సెక్రటరీ**
వేదసంస్కృత పాఠశాల, మూలాపేట-నెల్లూరు.

# దేశం నాకేమిస్తుందనికాదు- దేశానికి నేనేమివ్వగలను?

## రంగాగారితో రావూరి భరద్వాజ గోష్ఠి

డాక్టరు రావూరి భరద్వాజ:- నమస్కారం, ఆచార్య రంగాగారూ! అసలు రాజకీయాలలోకి మీరు ఎలా ప్రవేశించారు? ఎందుకు ప్రవేశించవలసి వచ్చింది? ఆరోజులలో మీతో వున్న రాజకీయ నాయకులు ఎవరెవరు? అప్పటి పరిస్థితులు ఏమిటి? మీరు ఎదుర్కొన్న యిబ్బందులు సమస్యలు ఏమిటి? మీ అనుభవాలు, జ్ఞాపకాలు వినాలని కుతూహలంగా వుంది. దయచేసి చెబుతారా?

ఆచార్య రంగాగారు:- నామొట్టమొదటి గురువు ఆంజనేయులుగారు. ఆయన రైతు పనువున్నారు. వారికో అమ్మమ్మ వుండేది. పెద్దమునలమ్మ. వారి కోట్లాలలో పడుకునేవాడిని. పురాణగాథలు చెబుతూవుండేది. ఆంజనేయుడు మనిషి పట్టంపోయినస్తూవుండే వారు సహాయంగా దీపావళి. అక్కడ ఏమిటని అడిగాను. అక్కడ బ్రిటీషువాడిని తోసివేయడానికి బహాయులు కొట్టేస్తున్నారు. బ్రహ్మాండంగా! అక్కడవాలహాపడి జరుగుతూవున్నది. దాన్ని చూసి మనం అందరంకూడా మొదలుపెట్టాలి. దారుణంతో ఒక్కదళమ్మ టపాకాయలు ఎగిరిపోయాయి. బ్రిటీషువారు గంగలో పడిపోతున్నారు. ఎవరు - ఈ బ్రిటీషు వారు?

ప్రశ్న:- ఏమిటి సంగతి అని అడిగారా?

జవాబు:- అవును. అప్పటి నావయసు 15 సంవత్సరాలు. అప్పుడు నెప్పాకు వచ్చారు. రాణి సంయుక్తగురించి వరివా పుస్తకం! అష్టసిస్టాకమంటి హోరీ వచ్చారు. అమాదిరిగా తెల్లవారూవచ్చారు. పోలీసులు వచ్చారు. పృథ్వీరాజు పోయాడు. మళ్ళా రాడా?" అని ప్రశ్నలు, అలా కథ ప్రారంభం అయినది. కొవ్వాళ్ల చదువు మొదలుపెట్టాను, పుస్తకాలను. పుస్తకాలు చదవటమే కొన్ని అర్థంఅయ్యేవి: కొన్ని అర్థమయ్యేవికావు. ఇలా పోతూవుండగా ఆయన ఏమిచేశాడు. అనీబెసెంటును జైలులోపెట్టారని చెప్పారు. అప్పుడు "న్యూ ఇండియా" వస్తుండేది. కొంచెం కొంచెం చదవడం మొదలుపెట్టాను. అనీబిసెంట్ అంటే మాఅందరికీ ప్రాణం. వసంతమ్మ అని తెలుగువారు పేరు పెట్టారు. వసంతమ్మ మనసంస్కృతిలో మనపోరాటంలో భాగస్తురాలు అయిపోయింది. ఆమెను జైలులోపెడతారా? ఏమిచేస్తాం? చేసేది ఏముంది? అని అడిగితే పోలీసులమీద "కేకలువేయండి" అన్నారు- మేము కేకలువేయడం మొదలు పెట్టాము. పోలీసులువచ్చారు. బెదిరించారు. జైలులోకి తీసుకవెళతామన్నారు. "మావాడిని జైలులో పెడతారా" అని మా అమ్మ గగ్గోలుపెట్టింది. "వరవాలేదులే" అని నేను ఏదో అన్నాను. పోలీసులు వెళ్లిపోయారు. అట్లా ప్రారంభం అయినది. కాంగ్రెస్ అనేది ఒకటివుంది అన్నారు. "దాన్నిగురించి పుస్తకాలు ఎక్కడ" అని అడిగాను "జాతీయ కాంగ్రెస్ గురించి పుస్తకం కందుకూరి వీరేశలింగంగారు వ్రాశారు. వీరేశలింగంగారు వారు గురుతు తెలుగుభాషలో మాటవున్నా వద్యంఅన్నా, వచనంఅన్నా ఆంజనేయులు గారికి: వీరేశలింగంగారు ఏమివ్రాస్తే అదేవేదం. చదివేశాము; జాతీయకాంగ్రెస్ తెల్లవారిని తోసివేయాలని అంటున్నది. నెల్లూరులో ఆంధ్ర కాంగ్రెస్ జరుగుతూ వున్నది. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారు ప్రెసిడెంటు. ఆయన 'దేశభక్త' అనేమాటకు ప్రాణంపోశారు. దేశభక్తి ... దేశభక్తి మనిషిగా కనబడ్డాడు అక్కడేకొంగ



పేరుతో వెళ్ళాను. వాలంటరీగ్రౌండ్‌కక అక్కడ ప్రారంభం అయినది. 1925లో మహాత్మాగాంధీ గారిని ఒప్పించాను ఆక్స్‌ఫర్డ్ ప్రావైన్ దేశంకోసం పుడలవి. ఇంగ్లీషు భాషలో వ్రాశాను. దేశోద్ధారక నాగేశ్వరరావుగారి దయవల్ల తెలుగులో పుస్తకం చలా శేషగిరిరావుగారు ప్రచురణచేయగా ఒకపుస్తకం వ్రాశాను. 'పంచములు- వయోజన ఓటింగ్' అని పేరుపెట్టాను. జవహర్‌లాల్ నెహ్రూ నన్నుచూసి వాగురించివిని "ఓహో మీరు అతడివా" అన్నారు. అప్పటి అధ్యక్షతన సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తీర్మానం పాస్ చేశారు. నేను ఊగిపోయి మహాత్మా గాంధీగారి దగ్గరకుపోయాను. అప్పటికి ఉద్యోగంలో చేరాను. ఆశీర్వదించిరి.

> ఇవి ఆచార్య రంగాగారి జ్ఞాపకాలు, అనుభవాలు- దాదాపు అరువదిశాబ్దాలక్రితం ఆయన గాంధీజీ పిలుపు నందుకొని స్వాతంత్ర్యోద్యమంలో దుమికిన నాటి స్మృతులివి. ఆనాటిచరిత్రను స్వానుభవంతో చెప్పగలిగిన వారు ఒక్కొకరే రాలిపోతున్నారు. మిగిలిన కొద్దిమందిలో రంగాగారొకరు. స్వాతంత్ర్యోద్యమంతో పాటు, జమీందారీరైతు ఉద్యమాన్నికూడా నడిపిన నాయకుడాయన. 'ఆకాశవాణి' కోసం ఆయనతో కళాప్రపూర్ణ డాక్టర్ రావూరి భరద్వాజ జరిపిన గోష్ఠి- చదవండి. —సం॥

అప్పుడు కంప్లీట్ ఇండిపెండెన్స్ అనేవారు. అప్పుడు వారు - గాంధీజీ మీనిదేనా. మళ్ళా మీకేమీయకు అన్నారు. నేను ఉద్యోగం వదిలిపెడతాను అన్నాను. అప్పుడాయన, "వదిలివేయవద్దు. నా ... జ్ఞానము సహాయంగా ఉండాలి. దేశానికి సేవ కర్తు కొంతకాలం కావాలి. దానికి నిన్ను నమ్మినాను, నమ్మకొంటున్నారు. నేను ఇంకా వట్టోస్మరిలో కూడా చాలరు, కాంగ్రెస్ సన్న యిదిమ లోకి ఉండు" అన్నారు. 1930 వచ్చింది. కరువు ముంచిపోతూ వుంది. మహాత్మా గాంధీ కేకవేశారు. ప్రపంచం పూనిపోయింది: "నాకు ఏమైనా ఈ పరిస్థితి ఓపికలేదకేరాలి. స్వతంత్రంతో భారత దేశానికి రావాలి, దీనికి తిరుగులేదు" అనడంతో ఆ ఒక్క మాటతో స్వాతంత్ర్యంలో నిప్పురేగిపోయింది: దాంతోనాకు మహాత్మాగాంధీ దగ్గరకు పోయాను. "ఉద్యోగం ఉంటను నేను" అన్నాను. "మనిషి రావద్దు" అన్నారు "శిక్ష వేస్తారా" అన్నాను. "శిక్షే, ఒక విధముగా శిక్షే. రావద్దు" అన్నారు. ఇంకొక పెద్ద ప్రశ్న వచ్చింది, డిస్ట్రిక్ట్ బోర్డ్ ఎలక్షన్లు జరుగుతూవుంటే కాంగ్రెసు తరపున పోటీ వుండాలా, వద్దా అని. మహాత్మాగాంధీ కేవి. రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సు ఈ దేశానికి సంబంధించినది కాదు అని రాజీనామా పెట్టేశాను ఆయన ... మళ్ళా తిరిగి ఎన్నికలు. రాజకీయాలకే కాన్ఫరెన్సు ... పెడతామన్నారు. అప్పుడు ప్రకాశంగారు వచ్చారు "ఎక్కడా ఆ మాటలు మాట్లాడేది" అన్నారు. ... పోటీచేయకుండా చేశాను. ఆయన రాజీనామా పెట్టారు. బయటికి రావాలని. నేను నిలబడ్డాను. రెండు గోదావరులు, కృష్ణకు మళ్లా పోటీ లేకుండా వచ్చాను. అప్పుడు ఒక తమాషా జరిగింది. గాంధీటోపీమీద బ్యాన్ పెట్టారు కాంగ్రెస్‌వారికి అన్నంపెడితే జైలులో పెడతామన్నారు, నిలబడ్డాను. గెలిచాను అక్కడ వైస్‌రాయ్ పిలిచారు. "గాంధీటోపీతో రావాలంటే వస్తాను, లేకపోతే రాను." అన్నాను నేను "రండి! అందరూ టోపీలు బయటపెట్టినట్లే మీరు కూడా బయటపెట్టండి" అని కబురుచేశారు, అప్పుడు నేను "వారి టోపీల విషయం వేరు. అవి బయట ఉంటాయి." అన్నాను.

ప్రశ్న: అది హేట్సుకదా! బయటనే ఉంటాయి.

జవాబు: అవును వాటి గాంధీటోపీ నా డ్రెస్‌లో అంతర్భాగం. గాంధీటోపీతో రమ్మంటే వస్తాను, లేకపోతే రాను". అన్నాను వారు రమ్మన్నారు, వెళ్ళాను. గాంధీ టోపీమీద 144 సెక్షను రద్దుచేసి వారేగారు భారతదేశం అంతటా. ఈ దెబ్బతో ఒకపీడ వదిలింది. తరువాత నేను మహాత్మాగాంధీ దగ్గరకు వెళ్ళి చెప్పగా ఎవర్లో ప్రాంతైన ఒప్పుకున్నారు రైతులు. కూలీలు ఉన్నారు. వారి ధాన్యము బిడిమ్ము అమ్మిపెట్టి వైస్‌రాయ్‌కి అర్జీపెట్టం యిచ్చారు. కొన్ని బిడిమ్ము చెప్పారు "వందమెంబర్లు రైట్సు అని ఎందుకు ప్రయోగం చేయకూడదు" అన్నాను. జవహర్లాల్ నెహ్రూ గారు ఎరిగినట్లారు. భలే బాగుందన్నారు. అమెరికాలో యిది ఉందన్నారు, ఆలో

—కొరవ 12వ పేజీలో

# రద్దులు.. రద్దులు...!

ఇది రద్దుల సీజనుగా వున్నట్లుంది. కొత్తప్రభుత్వం వచ్చింది కాబట్టి మొదటగా పాతదంతా రద్దుచేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లుంది. కార్పొరేషన్లు, పట్టణాభివృద్ధి సంస్థలు, ప్రయివేటు ట్యూషన్లు, క్యాపిటేషన్ ఫీజులు రద్దయ్యాయి. ఇంకా ఏ సంస్థల రద్దు వరకు ఈ రద్దుల కార్యక్రమం కొనసాగుతుందేమో తెలియదు.

ప్రభుత్వం మారినప్పుడు పాత ప్రభుత్వంచే నియమింపబడిన అధికారులు స్వచ్ఛందంగా వైదొలగడం సాంప్రదాయం; అది వృత్త సాంప్రదాయం కాదు, సత్సాంప్రదాయం. ఆ సాంప్రదాయాన్ని కొందరుపాటించరు. కొందరు చూద్దామనే అనుకొని వూరుకున్నారు. అటువంటప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వాటిని రద్దు చేయడాన్ని ఆక్షేపించలేము.

స్కూళ్లు, కాలేజీలలో ప్రయివేటు ట్యూషన్లను రద్దుచేయడం సముచిత చర్య అని మా అభిప్రాయం. పాఠశాలల్లో, కళాశాలల్లో పాఠ్య బోధన దిగజారిపోయింది. విద్యార్థుల శ్రద్ధాసక్తులు అంతకంటే సన్నగిలిపోయాయనుకోండి! హైస్కూలు అధ్యాపకులు, కళాశాల ఉపన్యాసకుల దృష్టి అంతా ట్యూషన్లమీద కేంద్రీకృతమైపోయింది. స్కూలుకుగాని, కాలేజీకి గాని రావడం నామకార్థమైపోయింది; తమ ఆశ్రయించిన విద్యార్థులు, తరగతులే టీచర్లకు లెక్చరర్లకు ప్రధానమైపోయాయి, ట్యూషన్ చెప్పించుకుంటే తప్ప గట్టెక్కలేమనే అభిప్రాయం విద్యార్థులలో, తల్లిదండ్రులలో గట్టిగా ఏర్పడిపోయింది. అందువల్లనే స్కూల్లో, కాలేజీలో చేరడంతో బాటే, ట్యూషన్లు కూడా ఏర్పాటుచేసుకోవడం ఏకసమయంలో జరిగిపోతున్నది.

కొందరు హైస్కూలు టీచర్లు, కాలేజి లెక్చరర్ల ఇళ్ళవద్ద అయితే పోటీ స్కూళ్ళు పోటీ కాలేజీలన్నట్లుగా వుంది విద్యార్థుల సంఖ్య. ఈ ట్యూషన్లు షిఫ్టుపద్ధతిలో జరుగుతున్నాయి. కొందరు లెక్చరర్లవద్ద అయితే వారిగైడు వందల మంది విద్యార్థులున్నారంటే అతిశయోక్తి కాదు; అక్షరసత్యమే. ఒక్కొక్కరు సంవత్సరానికి లక్షలు ఆర్జిస్తున్నారన్నా ఆశ్చర్యం కాదు. ఇది పచ్చినిజం. ఈ పరిస్థితుల్లో అధ్యాపకులకు పాఠశాలల్లో బోధనమీద శ్రద్ధ ఎట్లా వుంటుంది? శ్రద్ధ తిప్పుకున్నా శక్తి ఎక్కడనుండి వస్తుంది? ట్యూషన్లలో చదువుకునే విద్యార్థులకు పాఠశాలకు పోవాలనే ధ్యాస ఎందుకుంటుంది? పాస్‌కు ట్యూషన్ పరమ మార్గమనే నమ్మకం ఏర్పడిపోయిన ఈ సమయంలో, ట్యూషన్ చెప్పించుకోలేని పేదవిద్యార్థిగతేమిటి? అందువల్ల ట్యూషన్లను రద్దుచేయడంద్వారా విద్యారంగానికి మహోపకారం చేశారు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు.

కాపిటేషన్‌ఫీజు రద్దు ఒకరాజకీయ సమస్య అయిపోయింది. ఆవేశపూరిత సమస్య అయిపోయింది. ఈ విషయంలో ఆ సమస్య మంచి చెడ్డలు, సాధకబాధకాలు, లాభనష్టాలువగైరా విషయాలను ప్రశాంతచిత్తంతో విశ్లేషించుకొని పరిశీలించుకొనే వాతావరణంకూడా లేకుండాపోయింది. కాపిటేషన్‌ఫీజు రద్దుచేయాలన్నవాడు అభ్యుదయ కాముకుడుగా, స్వార్థరహితుడుగా చెలామణి అవుతున్నాడు; మన విద్యావసరాలు, సన్నివేశాలు మున్నగువాటిని పరిగణనకు తీసుకొని వాస్తవదృష్టితో ఏదైనా అభిప్రాయం వెలిబుచ్చితే అభివృద్ధి నిరోధకుడుగా, స్వార్థపరుడుగా చిత్రించబడుతున్నాడు. అటువంటి పరిస్థితుల్లో ఎవడుమాత్రం ముందుకువచ్చి ఆ విషయమై ఏమి చెప్పడానికైనా ఎట్లా సాహసిస్తాడు? ఈ సమస్యపై వచ్చేవారం చర్చించుకుందాము. ★

# మా గోడు వినబడుతుందా?

## జనవాణి

### తెలుగుపండితుల గోడు

తెలుగుభాషను అందలం ఎక్కించాలంటున్న ప్రభుత్వమే తెలుగుభాషాపండితులను అణగదొక్కుతూంది. అన్ని కార్యాలయాలలో తెలుగు అధికారభాషగా వాడాలని ఒకవైపు అంటూ, మరొకవైపు తెలుగు పండితులమీద శీతకన్ను వేస్తున్నారు.

ఇటీవల కొత్తగా యేర్పాటుచేసిన మూడుదశల వేతనవిధానంలో భాషా పండితులను మూడవగ్రూపులో చేర్చారు. ఇది వారికి తీరని అన్యాయం అయింది. హెడ్మాస్టర్ను మొదటి గ్రూపుగాను, బి.ఇడి అసిస్టెంటును రెండవగ్రూపుగాను; హయ్యర్‌గ్రేడ్, సెకండరీ గ్రేడ్, క్రాఫ్టు, డ్రాయింగు, పి.ఇ.టి. మాస్టర్లు, రెండవ గ్రేడ్ భాషాపండితుల్ని మూడవ గ్రేడ్ లోనూ చేర్చినట్లు ఉత్తర్వులో వుంది.

భాషాపండితుడు కావాలంటే, ఎస్.ఎస్.ఎల్.సి. పాసై, పిదప నాలుగేళ్ళ యూనివర్శిటీ వారి తెలుగు విద్వాన్ పట్టా తీసుకొని, తిరిగి ఆరు నెలలు పండిట్స్ ట్రెయినింగ్ పాసు కావాలి. ఇంత అర్హత కల్గిన పండితుల్ని మూడవగ్రూపులో చేర్చి ఎస్.ఎస్.ఎల్.సి. తర్వాత ట్రెయినింగ్ పొంది ఉపాధ్యాయ వృత్తి చేపట్టినవారితో సమానం చేశారు; వారితో సమానమైన వేతనాలను నిర్ణయించారు. ఇంతకంటే దారుణం మరొకటుంటుందా? భాషాపండితుల మాదిరినే యూనివర్శిటీ డిగ్రీలు పొంది, బి.ఇడి. పాసైనవారికి మాత్రం రు. 700లు బేసిక్ నిర్ణయించి, మమ్మల్ని మాత్రం మూడవ గ్రూపులో రు. 530 బేసిక్ పేలో పెట్టడం ఏమిన్యాయం? ఇదేనా తెలుగు భాషకు, తెలుగు అధ్యాపకులకు ప్రభుత్వం చేసే ఘనసన్మానం?

కోగిలి —కె. ప్రసాద్

### పెన్షన్‌దారు గోడు

నేనొక బ్రతకలేని బడిపంతుల్ని. ప్రైవేట్ మేనేజిమెంటుస్కూలుపెట్టి ఇద్దరు ముగ్గురికి ఉపాధికల్పించి టీచరు పనే జరుగా పనిచేస్తుండేవాణ్ణి. 1957 లో నా స్కూలును ప్రభుత్వం తీసుకున్నది. 1972 లో నేను రిటైరయ్యాను. 55 ఏళ్ళకే నన్ను పంచాయితీ సమితివారు రిటైర్‌చేశారు.

చెన్నారెడ్డిగారు రిటైర్‌మెంటువయస్సు 58 కి పెంచారు; కానీ అది మాబోంట్లకు తీరని అన్యాయంచేసింది. 1974 ఏప్రిల్ తర్వాత రిటైరైనవారికి లిబరలైజ్డ్ పెన్షన్ అని హెచ్చుపెన్షనిస్తూ, అంతకు ముందు రిటైరైనవారికి పాతపెన్షన్ ఇస్తున్నారు. ముందొచ్చిన చెవులకంటె వెనకొచ్చిన కొమ్ములువాడి అన్నసామెతగా తయారైంది ఈ విధానం. రిటైర్‌మెంటు వయస్సులో మూడుసంవత్సరాలు నష్టపోయినవారికి అస్సలు ప్రభుత్వం ఏ పరిహారమూ చెల్లించలేదు.

ఒకేగ్రేడులో రిటైరైనవారికి ఒకేవిధమైన పెన్షన్ వుండడం న్యాయం. అందులో కొందరికి లిబరలైజ్డ్, మరికొందరికి పాత పెన్షన్ ఇవ్వడం సవతితల్లిప్రేమ అవక తప్పదు. ప్రభుత్వం ఇతరశాఖలలో, ఇతర ఉద్యోగులమీద కోటానుకోట్లు ఖర్చుచేస్తూంది. కానీ నోరూవాయీలేని బడిపంతుళ్ళకు-అందులోనూ రిటైరై కష్టంగా కాలంగడుపుతున్న పేదటీచర్లకు అన్యాయంచేస్తూందంటే, అది మా దురదృష్టం అనుకోవడంతప్ప చేయగల్గిందేమీలేదు. 55 ఏళ్ళకు రిటైరైనా, 58 ఏళ్ళకు రిటైరైనా. రిటైర్మెంటన్నది అందరికీ ఒక్కటే! అందులో వ్యత్యాసం చూపడం, మూడేళ్ళ సర్వీసు కలిసివచ్చిన అదృష్టవంతులనే ఆదరించి, 55 ఏళ్ళవయస్సుకే రిటైర్ కావలసివచ్చిన దురదృష్టవంతుల నోట్లుకొట్టడం అన్యా

—కొరవ 8 పేజీలో

అంతుతేలని - తేల్చని - నేరాలను గూర్చి (28తేది) ఆసక్తికరంగా రాశారు. జిల్లాలో ఏదైనా హత్యానేరమో, మరేదైనా సంచలనాత్మకమైన నేరమో జరిగినప్పుడు, అందరూ దాన్నిగూర్చి చెప్పుకోవడం మామూలు. పత్రికలుకూడా వాటిని ప్రముఖంగారాసి, అనుబంధంగా "జిల్లాప్రజలు భయభ్రాంతులైవున్నారు"నే వ్యాఖ్యనుకూడా జోడిస్తుంటాయి. అంతే కాదు: ఆ కేసును ఏఏ అధికారులు, ఎవరెవరి పర్యవేక్షణలో, ఎవరెవరి సహాయంతో దర్యాప్తుచేస్తున్నదీ పూర్తి వివరాలుకూడా కొన్ని పత్రికలు అందజేస్తాయి. కానీ, ఆటుతర్వాత ఆ దర్యాప్తు ఏమైందీ ఎవరూ పట్టించుకోరు. ఏ పత్రికా రాయదు. అరెస్టులు జరిగితే తప్ప, ఏ దినపత్రికలోనూ ఆనేరంగూర్చి తర్వాత ఒక్కముక్కయినా రాదు.

పైపాడు హత్యలు అంతమాత్రమైనా దర్యాప్తు జరిగి, కొంతవరకైనా అంతుతేలాయంటే, అందుకు 'జమీన్‌రైతు' కారణం. కానీ ఎన్నిపత్రికలుఇట్లాలోతుకు వెళ్ళి దర్యాప్తు జరపగల్గుతున్నాయి?

## నేరాల దర్యాప్తులలో పత్రికల పాత్రయేమిటి?

అసలంత శ్రద్ధాశక్తులు ఏ పత్రిక కనబర్చగల్గుతుంది?

పైగా పత్రికలు సాధారణంగా పోలీసువారి కథనాన్ని విలేకరులు మాదిరి

**మేము-మీరు**

వల్లించడంతో సరిపెట్టుకుంటున్నాయి: అంతటితో తమబాధ్యత తీరిపోయినట్లు భావిస్తున్నాయి. కానీ ఒకనేరం జరిగినప్పుడు, అందులో పోలీసు కథనం ఒక్కటే ప్రామాణికంకాదు. యదార్థంగా జరిగిందొకటైతే, పోలీసుల ఆరోపణ మరొకటి కావడం మనంఎన్నోసార్లుచూశాం.

—కొరవ 8 వ పేజీలో

శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి
దేవస్థానము - జన్నవాడ

మహాశివరాత్రి మహోత్సవ
ఆహ్వానము

11-2-83 తేది శుక్రవారము రాత్రి 12 గం. నుండి శ్రీ స్వామి వారికి "లింగోద్భవ అభిషేకము" మంగళహారతులు. రా. 1 గం. నుండి "వెండి నందిసేవ" గ్రామోత్సవము జరుగును. కాన భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

ఉభయకర్తలు: అల్లూరు రాంసింగ్, నెల్లూరు.
అలంకరణ: జి. సుబ్బారావు, మాయా ఫ్యాన్సీషాపు, నెల్లూరు.

ఇట్లు: పాలకవర్గము.



# కృష్ణాపట్నానికి శాప విముక్తి ఎప్పుడు?

"మనవాళ్ళు వట్టి వెధవాయిలోయ్" అని శ్రీ మా గ గిరీశం పంతులుగారు ఊర్కే సెలవిచ్చారంటారా? ఎంతో అనుభవాన్ని అర్హతనీ కలబోసి వడబోసి సెలవిచ్చిన మాట గనుకనే అది ఈనాటికీ మనం పట్టంకట్టి వేలాడదీసుకో దగిందిగా వెలాతలో ఉంది.

## పాతికేళ్ళుగా పరిశీలనలు జరుగుతూనే వున్నాయి! బ్రిటిష్ ప్రభుత్వంకూడా ముందుకొచ్చింది! ఐనా ఏ రామపాదం తగలాలో...!

కాకపోతే అఫ్టరాల్ ఒక చిన్న రేవుకు యింత ప్రయత్నం జరగాలా? ఇంతకాలం గడవాలా? ఏనాటిది మన కృష్ణాపట్నం? దానా క చిన్న రేవుగా- లేదా కనీసం ఒక చేపలరేవుగా నైనా- అభివృద్ధి చేయాలనే ఆలోచన ఏనాటిది? ఎన్ని ప్రయత్నాలు, ఎన్ని వినతులు విన్నపాలు, ఎన్ని వత్తాలు, ఎన్ని పరిశీలనలు జరిగాయి దానికి! పుట్టుపూర్వోత్తరాల మాట అటుంచండి; వాటిలోకి తర్వాత పోదాం- ఇటీవలి కాలంలో ఎంత హంగామా జరిగింది కృష్ణాపట్నం రేవుకోసం!

ఎంత జరిగినా, ఎన్నాళ్ళుగా ఎన్నేళ్ళుగా ఎంతమంది ఎన్నెన్ని ప్రయత్నాలు చేసినా, ఈనాటికి నెల్లూరీయుల కలొక తీరనికలగా- గా దు కా దు, తీరంచేరని [illegible] మిగిలిపోయింది. 1956- అంటే పాతికేళ్ళదాటి పోయాయన్నమాట- అప్పుడు కల్గిన కదలిక.... అంతే! ఈనాటికి వేసిన గొంగళి వేసిన చోటనే! అప్పట్లో ఎ పి మల్లారెడ్డిగారి ప్రయత్నంతో, ఏదో జరిగిపోగలదనే ఆశ కల్గింది. కానీ మూడేళ్ళదాకా ఏమీ జరగలేదు. తర్వాత 1959 ప్రాంతాల్లో కాటోలు ఐ.ఎన్.ఎస్. సట్లెజ్ అనే నౌక కృష్ణాపట్నంలో కొంతసర్వే జరిపిపోయింది [illegible] అస్ట్రేలియాకు చెందిన ఒక నిపుణుడొచ్చి, కృష్ణాపట్నాన్ని చూసి 'ఇది నిజంగా హార్బర్ల స్వర్గము' అని ప్రశంసించి పోయింది.

అటువంటి ప్రశంసలు ఈనాడేముని, దాదాపు వంద సంవత్సరాలకుపైగా విన వస్తున్నవే! కృష్ణాపట్నం గెస్ట్ హౌస్ ముందు లాన్‌లో కూర్చొంటే వినవచ్చే సాగరఘోషతో ఈ ప్రశంసాగీతాలే ప్రతిధ్వనిస్తున్నాయేమోననిపిస్తుంది! నూరేళ్ళకు ముందు- 1873లో జె ఎ సి. బాస్వెల్ నెల్లూరుజిల్లా మాన్యువల్‌లో కృష్ణాపట్నాన్ని- మాటలనేనాకవోయినా- జాలర్ల స్వర్గధామంగానే వర్ణించాడు-

"The anchorage at this port outside the bar is deemed to be unsafe, not being a good holding ground; but within the bar there is a fine backwater, with great depth of water, where there are many advantages for forming an excellent harbour and place of refuge for ships of moderate tonnage" అంటాడు బాస్వెల్. కృష్ణాపట్నం వద్ద కండ్లేరు నది [illegible] ఖాతంతో కలిసే ప్రదేశంలో ఒక యిసుక దిబ్బ వుంది. దాన్నే సాండ్ బార్ (Sand Bar) అంటారు. ఆ దానికి అవతలవున్న బ్యాక్ వాటర్ చాలా లోతు వుండడంవల్ల నౌకానిరేవు యేర్పాటుకి అనుకూలంగా వుందని ఆయన అప్పుడే రాసి పెట్టి పోయాడు. కృష్ణాపట్నంలో ఒక ప్పుడు ఉప్పు వ్యాపారం పెద్ద యెత్తున సాగుతుండేదని; ముఖ్యంగా ఇంగ్లీషు వారి నౌకలద్వారా ఈ ఎగుమతులు ఎక్కు-

—కొరవ 10 వ పేజీలో

## హాజరా, చదువా- ఏదిముఖ్యం?

మధ్యాహ్న భోజనపథకం లక్ష్యం కేవలం విద్యార్థులను హాజరులను ఆకర్షించడమే అయితే ఆ లక్ష్యం చాలా తక్కువస్థాయిలో నెరవేరిందని చెప్పాలి. హరిజన విద్యార్థుల హాజరు వృద్ధి నందిమాత్రం చెప్పుకోదగ్గది జరిగింది. గిరిజన విద్యార్థులు, ఈ పథకంవల్ల ఏమాత్రం ఆకర్షితులు కాలేదు. అలాగే యింటివద్ద పనుల వల్ల అసలు పశువులను కాయటకు వెళ్ళే వారు యింకా ఇతర కారణాలవల్ల బడికిరానివారు ఎవ్వరూ ఈపథకంవల్ల ఆకర్షితులు కాలేదు.

అయితే దూరప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులకు భోజనం వెంటతెచ్చుకొనే భారం తగ్గిపోయింది. అప్పటివరకు పిల్లలబడిలో చేర్పని తలిదండ్రులు వారి వారి పిల్లలపేర్లను నమోదుచేయించుటకు తొందరపడినారు. చిన్నపిల్లలను మాని కొంతమంది యింటివద్ద నేర్పించినారు క్రమం తప్పకుండా హాజరుకు రావడం జరుగు తున్నది. ఎందుకంటే వారితోపాటు వారి పిల్లలకుకూడా బడిలోనే భోజనం దొరుకు తుందనే వుద్దేశంతో వాసుకున్నారు.

ఈపథకం వృధాయా అని విద్యార్థుల మనస్సు ఆలోచన అన్నీ చదువుపైన గాక భోజనంపైకి వెళ్తున్నాయి. కంచాలులేక, విస్తరాకులు తెచ్చుకోవడం వాటిని శుభ్రంచేసుకోవడం, ఎప్పుడెప్పుడు వేళ అవుతుందా అని నిరీక్షించడమేకాని చదువుమీద శ్రద్ధలేకుండాపోయింది.

ప్రారంభంలో కొందరు విద్యార్థులు మేము విస్తరాకులు కంచాలు తెచ్చుకోము, మాకసలు అన్నం అక్కరలేదు అని అన్నారు. వారికి నచ్చచెప్పి విస్తరాకులైనా తెచ్చుకోమని చెప్పడం, వారు చివరకు అంగీకరించడం జరిగింది. కొందరు మాకు అన్నం సరిపోవడంలేదు మళ్లీ యింటికివెళ్ళి భోజనం చేసిరావాలి అని వెళ్తున్నారు.

ఉపాధ్యాయులకు ఎక్కువైన ముఖ్య సమస్య వంటచెరకు. విద్యార్థికి వారిచ్చు 10 పైసలలో ఎక్కువభాగం వంట చెరకుకే సరిపోతుంది. అసలు వంటచెరకు సమకూర్చుకోవడం భారంగా పరిణమించింది. అదిగాక యిచ్చినవస్తువులు బియ్యం వగైరా తూకంప్రకారం యివ్వాలికాని అట్లాచేయడానికి వీలులేనందువల్ల ఉద్యోగులు వారికి ప్రకారం జరుగు తున్నది. లెక్కలు వ్రాయడం, సరిచూసుకోవడం, అన్నివస్తువులు సక్రమంగా వాడబడుతున్నాయా లేదా అని పరిశీలించడంతో ఉపాధ్యాయులు [illegible] తున్నది. లేకపోగతి ఎవ్వరో ఒకరోజే తలపట్టుకొని కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఉపాధ్యాయుడు ప్రశాంతమైన మనస్సుతో పాఠశాలకు వెళ్ళినప్పుడే విద్యాబోధన సక్రమంగా జరుగుతుంది. అనేక ఇబ్బందులతో సతమతమవుతున్న ఉపాధ్యాయులకు ఈ మధ్యాహ్నభోజన పథకం తలనొప్పిగా తయారయింది. విద్యార్థులకు విద్యాబోధనచేయ్యే పాఠశాలలకు రావడమే ప్రధానంగా అన్న విషయాన్ని గమనించకపోవడం విచారకరం.

- ఒక ఉపాధ్యాయుడు

(ఇంకొక అభిప్రాయం 10 వ పేజీలో చదవండి)

*

### మీ అభిప్రాయం?

మధ్యాహ్నభోజన పథకంమీద, రొట్టెపాలు కార్యక్రమంమీద ఇద్దరు ఉపాధ్యాయులు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఇక్కడ ఇస్తున్నాము. ఈ పథకాలమీద మీ అభిప్రాయం ఏమిటి? మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు నిర్మొహమాటంగా వ్రాయవచ్చు. పేరు ఏ పరిస్థితుల్లోను వెల్లడికాదు. అయితే ఉపాధ్యాయులే వ్రాయాలి!

-సం. జ. రై.

*


## శ్రద్ధాంజలి



మా అభిమానాన్ని, ఆదరాన్ని చూరగొన్న

మా

రామమోహన్

ప్రథమ వర్ధంతి

18-2-1983 తేది.

తదాత్మకు శ్రీ శ్రీ శ్రీ నారసింహస్వామిని శాంతిని ప్రసాదించమని ప్రార్థిస్తూ-

వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.


- యానాటి రాజారామిరెడ్డి, రంగమ్మ.

మరియు కుటుంబ సభ్యులు,

వరకవిపూడి.



NEW MECO-MIX



HANDSOME HARDWORKING -A PROMISE FOR LIFE.

ప్రతి మిక్సరుతో

రూ. 22/- విలువకలిగిన

హైయిజెనిక్ స్టీలు బాక్సు

ఉచితం

-నెల్లూరు జిల్లా స్టాకిస్టులు-

సాయినాథ్ అండ్ కంపెని

ట్రంకురోడ్ - నెల్లూరు

ఫోన్: 5078

# "ఈతుపాను సాయం పైతుపాను కా?"

తుపాలో వష్టపోయిన రైతులకు యివ్వటికి సాయం అందలేదని జిల్లాలో ప్రజలోలగావుంది. ముఖ్యంగా విమ్మరైతులు మంచి పిర్యాదులు వరంవరగా వస్తున్నాయి. తీవ్రమవ్వింది ఉక్కోండలో- అంటే వాలుగునెలలు కావస్తున్నాయన్న మాట. అవా యివ్వటికిరైతులకు సాయం అందలేదంటే ఏమనుకోవాలి?

అధికారులవరిగికే యివ్వటికి కోటి 19 లక్షలు ఐట్నాడా వేశామని చెప్పున్నారు. అంకా హెక్టుకక్కువ మూడు వేల రరభాప్రులవ్వాయట; వాటన్నిటికీ యింకొక కోట్లరూపాయలైనా యివ్వాల్సి వుంటుందని, అది మార్చి నెలాఖరులోగా స్తాల్సే ప్రామని అంటున్నారు. కలెక్టరు మహాశారావుగారు ఈ ఐట్నాడాకుగాను ప్రత్యేకంగా కొందరు ఉద్యోగుల్ని నియమించి, అగ మేఘాలమీద పూర్తికావాలని తొందరిస్తున్నారట. ఐతే యిది డబ్బుకోకూసివక్కువ హారం కాంట్రి, ఇందులో తొందరపాటు వల్ల ఏళ్ళు లొప్తాయని, ఒక ఎకరా వున్న తోట పదెకరాలు, వెయ్యిరూపాలిక్కువలు నిస్తే వేల రూపాయలు రాయడం కూడా జరుగుతూందని: అందువల్ల కాగ్రత్తగా లెక్కలుకట్టి ఐట్నాడా చేయడంలో అలస్యం తప్ప దని అధికారులు చెప్తున్నారు. పైగా ఇందులో తప్పుడు దరఖాస్తుల

# నెల్లూరు వుబ్బలట్లూరు విమర్శకుడు

సోమిం-

## శ్రీనివాసులు రెడ్డి

ఇరిగేషన్ మంత్రిగా తొట్టతొలిపాటిగా జిల్లాకు వచ్చిన శ్రీకల్లవరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోమిం ప్రాజెక్టు పర్మనెంట్లనీ చేయాలనీ వుద్యోగులు వినతిపత్రం యిచ్చారు. అది ఒక మిత్రుని ద్వారా.

రోజా దాన్నిచూస్తూ ఎక్కడ వున్నా మాట్లాడుతున్నాడుగదా, ప్రాజెక్టుపర్మనెంట్లని మాడవందుగుర్ల వచ్చినరోజేదిటి? నష్ట మేమిటి?

## మంచిపంట!

మొదటిపంటకు తక్కువ విస్తీర్ణంలో పాగైందికాని, పున్నంతవరకు ప్రహ్మాండమైనపంట. ఎకరాకి మూడుపుట్లు అయిన వారు మాతోచెప్పారు: మూడున్నరపుట్టి కూడా వుండొచ్చంటున్నారు. కనీసం పంట రెండుపుట్లు అనుకోండి!

ఐ.ఆర్.20 ప్రైసు బాలాగున్నాయి: కాని పండేదాకా వమ్మకంలేదు.

వేసవిపగ కనీసం తో మామూలుగా నుమారు 50 వేల ఎకరాల్లో సాగయ్యేది. ఇటువంటి 15, 16వేల ఎకరాలకంటే ఎక్కువ సాగైవట్టులేదు.

అన్నివిధాల గడ్డుసంవత్సరం!

## జి. ప. సమావేశం

9 తేది జిల్లాపరిషత్తు సమావేశం ఏర్పాటైంది. కానవర్తుల ప్రమాణ స్వీకారం, స్థాయిసంఘాలలో ఖాళీల పూర్తి ఎజెండాలో వుంటాయి. ఇంకేవైనా అవకోరే వుంటే వుండవలసిన అవసరంలేదు: గౌరవంగా రాజీనామా యిచ్చి వైదొంగవచ్చు! ఈ హింవనిషయం- సమీకుంనుకూడా తెదుగుదేశం ప్రభుత్వం అవ్యవస్థ చేస్తుందనుకోలేదు. ఇప్పుడు ఆ ప్రెసిడెంట్లకూ ప్రమాదం వచ్చింది.

ఎన్టీ రామారావుగారు ఒకనీతి మాక్రాన్ని వల్లిస్తుండినారు. ఎవరైనా తనపార్టీలో వేరాలపుంటే తన పదవికి రాజీనామాయిచ్చి వేరాలనే విందాధవను 'ట్రిక్కు'గా అమలు జరిపారు. తాను పార్టీ మూర్చిదులను ప్రోత్సహించవనికూడా చెప్పాడు. అవీకులు ఇంతలోనే, ఇంత కొద్దికాలంలోనే గాలికి వదలేశాడా ముఖ్యమంత్రి? అవి వీటికి వర్తింపవనా అయన వుద్దేశ్యం? కాంగ్రెస్ పార్టీ ఆధీనంలోవున్న జిల్లాపరిషత్తులు తెదుగుదేశానికి మారడమంటే అవకాశవాదాన్ని ప్రోత్సహించడం కాదా? ఇది అసీకికర్మకాదా? వధుల ఆక్రాంతిమనాన్ని పతనం గావించడం కాదా? వమతి అధ్యక్షులు ప్రజలచేత ఎన్నుకోండినవారు. వారిని దించడానికి ప్రయత్నించడం ప్రజలను అవమానించడం కాదా? ప్రజాస్వామ్యాన్ని పరిహసించడంకాదా?

ఇటువంటి అనుచిత కార్యాలవల్లనే కాంగ్రెస్ ప్రజల విశ్వాసానికి దూరమైంది. తెద, మెజారిటీ, వ్యవకాంతి ఇంత తీగ్రానం తెచ్చేవరకూ వారు వుండవలసిన అవసరంలేదు: గౌరవంగా రాజీనామా యిచ్చి వైదొంగవచ్చు! ఈ హింవని న

# సింహపురి సమస్యలు

(5 పేజీ కొరవ)

ఉండవు. అంతెందుకు? కస్తూరిదేవివిద్యాలయానుంచి అయికా వర్కుషాపుప్రాంతందాకా లైట్లు ఒకరోజువెలిగితే, రెండు రోజులు మూలుగుతాయి.

మరి చోటలో దొంగతనాలు జరుగుతున్నాయంటే జరగవా? ముఖ్యంగా ఆడవాళ్ళమెడల్లో మంగళసూత్రాలు తెంపుకొనిపోతున్నారంటే పోరా? మునిసిపాలిటీవారు దయతలచి దీపాలుపెట్టకుండా చేసినా దొంగతనం చేయలేకపోతే అది దొంగలకే అవమానంవుతుందికదా?

బల్బులువేసినా వుండటనివ్వడంలేదని మునిసిపల్ ప్రభువులంటున్నారు. బల్బులు తీసుకుపోకుండా ఏమైనా పకడ్బందీగా ఏర్పాటు చేయగూడదా అంటే, ఎవరికి పట్టిందిచెప్పండి? బల్బుపాడైపోతే దాన్ని తీసేసి కొత్తదివేయడానికి ఒక వారం రెండువారాలుకాదు, నెలాకాలాలు పడుతోంది.

అసలు దీనికి పాపలుకూడా కారణమే వనిపిస్తోంది. మాయింటి ఎదురుగా వీధిదీపం వెలగకపోతే, 'ఓహో వెలగలేదా!' అనుకుంటామేగానీ, దాన్నిగురించి మునిసిపాలిటీకి ఫిర్యాదుచేయాలనే ధ్యాసవాడు వుండదు. ఒకవేళ ఫిర్యాదుచేసినా, ప్రయోజనంలేదంటారా- అది వేరే విషయం. ఒకరికి పదిమంది గట్టిగా తగులుకుంటే, ఎంతమొద్దుబారిన మునిసిపాలిటీ అయినా కొంచెమైనా కదలితీరుతుందికదా? జనంవలనే సహకారంలేకపోతే ఇక మునిసిపాలిటీని నిందించిమాత్రం లాభమేమి చెప్పండి!

ఏమైనా టౌనులో వీధిదీపాలు అధ్వాన్నంగా వున్నాయి. దొంగలబెడద విపరీతంగావున్న ఈరోజుల్లో వీధిదీపాలుకూడా వెలగకపోతే అగ్నికి ఆజ్యంతోడైనట్టే! కౌన్సిలర్ మహాశయులు కాస్త యిటువంటి పనికిమాలిన విషయాలనుకూడా అప్పుడప్పుడు పట్టించుకోకపోతే, జనం మరీ ఇబ్బందిపడిపోతారని మనవి. చిత్తగించవలెను.

## అరాచకరాజ్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్!

మంచి ముహూర్తం కుదరకకాబోలు, దాదాపు నాలుగునెలలు నిరుపయోగంగా వున్న ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ మొన్న 16 తేదిమంచి పనిచేయడం ప్రారంభించాయి. ఇన్నాళ్ళకు మన నెల్లూరుపట్టణానికి నగరశోభను కల్గించే ఆటోమాటిక్ సిగ్నల్స్ వచ్చినందుకు సంతోషం.

రెండు చోట్ల సిగ్నల్స్ పెట్టారు. గాంధీబొమ్మవద్ద, కనకమహల్ కూడలిలో ఏర్పాటుచేశారు. టౌనుకిది కొత్త. జనానికి అలవాటుపడడానికి మరికొంత కాలం పడుతుంది.

ఆటోమేటిక్ సిగ్నల్స్‌వల్ల ట్రాఫిక్ క్రమబద్ధం కావడానికి అవకాశంవుంది. కానిస్టేబుల్ చేతులూపితే ఎవరూ లెక్క చేయడంలేదు. ఈమాట అంటే ఎగతాళి అనుకుంటారు. కానీ కాసేపు కస్తూరిదేవి విద్యాలయంవద్ద, మద్రాసు బస్టాండు, వి. ఆర్. కాలేజివద్ద నిలబడి ట్రాఫిక్ జరిగేతీరు గమనించండి. అక్కడ ట్రాఫిక్ కానిస్టేబుల్ వుండటమే చాలాకొద్దిసేపు. అకొద్దిసేపట్లో వాళ్ళపని పాపం, బోలెడన్ని వసూలు! పండ్లబండ్లు, టౌనుబస్సులు, రిక్షావాళ్లు.... ఒకటేమిటి? అన్నిటి'పని' చూడాలికదా? సదరు కార్యక్రమం ముగించుకొన్నతర్వాత బాతాఖానీ. ఎవడో దొరుకుతాడు; వాణ్ణి పిలిచి కబుర్లతో మునిగిపోతాడు కానిస్టేబుల్ మహాశయుడు ఈమధ్యలో అడపాదడపా కర్తవ్యతా నిర్వహణాసక్తి కల్గినవాడై సిగిలిస్తూడి. చేతులూపినా, ట్రాఫిక్ అదేమీపట్టించుకోదు. కావాలంటే, కస్తూరిదేవి విద్యాలయంవద్దవున్న ట్రాఫిక్ ఐలెండ్ చూడండి. టౌన్లోకి లారీలను రానివ్వకుండా, అక్కడినుంచి అడ్డగించడానికి కానిస్టేబుల్ ప్రయత్నించినా కొన్నిలారీలు ఖాతరుచేయకుండా దబాయించి పోతుంటాయి. లారీలేకాదు; సైకిళ్ళు స్కూటర్లు, కడకు రిక్షాలుకూడా కానిస్టేబుల్‌ని 'అదేకాలం' మ జానేదేవ్ అనేస్తున్నాయి!

ఈ పరిస్థితుల్లో ఆటోమేటిక్ సిగ్నల్స్ రావడం మంచిదే అయింది. బాగా రద్దీగా వున్న ప్రాంతాలంకోసే ఈ సిగ్నల్స్ పెట్టారు; అదీ బాగానేవుంది. కానీ రాత్రి 8 గంటలకంతా ఈ సిగ్నల్సును ఆపేస్తున్నారు. సిగ్నల్స్ వున్నంతసేపూ క్రమపద్ధతిలోవున్న ట్రాఫిక్, సిగ్నల్సు ఆగిపోయినతర్వాత విచ్చలవిడి అయిపోతున్నాయి. కనీసం రాత్రి 9-30 దాకా అయినా సిగ్నల్సుపనిచేయడం అవసరం.

పోతే, మిగతాప్రాంతాల మాటేమిటి? ఆటోమేటిక్ సిగ్నల్స్ లేకపోతేపోనీండి; కనీసం కానిస్టేబుళ్ళనైనా పకడ్బందీగా నిలబెట్టకపోతే, రానురాను విచ్చలవిడిగా అరాచకంగాపెరిగిపోతున్న ఈట్రాఫిక్‌ను అదుపుచేయటం వుంటుందా? రిక్షాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అసలు టౌనులో ట్రాఫిక్ అరాచకానికి రిక్షాలసంఖ్యాధిక్యమే ముఖ్యకారణం. రోడ్డు తమ సొంతమైనట్లు, రిక్షాలు యథేచ్ఛగాతిరుగుతుంటాయి; నిదానంగాకూడా రోడ్డుమధ్య పికాళ్లుకొడ్తుంటాయి. వాటిని అదుపుచేసే శక్తి కానిస్టేబుళ్ళకు వున్నట్టులేదు.

పైగా లారీల బెడదొకటి! రాత్రి వేళల్లో లారీలు టౌనులో యిష్టారాజ్యంగా తిరుగుతున్నాయి; వాటికి అదుపూ అజ్ఞా లేదు. రాత్రివేళల్లోనేకాదు; పట్టపగలు కూడా కానిస్టేబుళ్ళను దబాయించేసి టౌనులోకి జొరబడ్తున్నాయి లారీలు మరీ ఉదయాన టౌనులోకివచ్చే లారీల మితిమీరిన వేగం చెప్పనలవికాదు. అవి 'రైట్‌రాయల్‌'గా రాంగ్‌సైడ్ పోతుంటాయి.

మరి ఈ ట్రాఫిక్ విచ్చలవిడిని అదుపుచేసే బాధ్యత పోలీసుమీదలేదా? కొత్త ఎస్. పి. గారు ట్రాఫిక్ విషయం కాస్త శ్రద్ధవహించకపోతే లాభంలేదు.

## జిల్లావార్తలు

(5వ పేజీ కొరవ)

మొన్నొకరైతు అడిగాడు-'ఈతుపాను సాయం పైతుపానుకు అందుతుందా?' అని! ఇది అతిశయోక్తిగా వుంటే వుండవచ్చుగానీ, ఇందులోని ఆవేదన ఆందోళనను అధికారులర్థంచేసుకోవాలి. మార్చిలోగా కోటిరూపాయల పంపకం చేయాలని మంత్రి చెప్పినది అంతా. ఈ పంపకం జరిగితే అది అద్భుతమే అవుతుంది. కాబట్టి ఈ పంపకం త్వరితం చేయడం జరగాలి; ప్రభుత్వయంత్రాంగాన్నంతటినీ కేంద్రీకరించి, పకడ్బందీగా వేగంగా పంపకం జరిగేటట్టుచూడాలి. కలెక్టరు ఈ చర్య తీసుకొనకపోతే, రైతులకు ఆందోళన పెరిగిపోతుంది.

### కలెక్టరు కార్యక్రమం

జిల్లాకలెక్టరు కుమారి సుజాతారావుగారి కార్యక్రమం ఇదీ-

5 తేది ఇందుకూరుపేట. 6, 7 తేదులలో నెల్లూరు. 8 తేది కావలి. 9 తేది నెల్లూరు-జి. వ. సమావేశం. 10 తేది నెల్లూరు-ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు సమావేశం. 11-నెల్లూరు. 12 ఆత్మకూరు. 13 మంచి 15 దాకా నెల్లూరు

### ప్రారంభోత్సవానికి నోచుకోని ఇన్నపల్లె స్కూలుభవనం

ఆత్మకూరు తాలూకా ఇన్నపల్లెలో రెండేళ్ళక్రితం నిర్మించిన పంచాయతీ ప్రాథమిక పాఠశాల భవనానికి ఈరోజుదాకా ప్రారంభోత్సవం జరగలేదట-అంటే అపార్థం చేసుకోకండి-ప్రారంభోత్సవం కాలూకా రిబ్బను కత్తిరింపు కార్యక్రమమంటూ జరగలేదన్నమాట. అందువల్ల అది కాస్తా గ్రామాభివృద్ధి కేంద్రంగా విరాజిల్లుతుందని శ్రీ ఆర్. ఉమామహేశ్వరరావు రాస్తున్నారు.

1981లో నిర్మించారట ఈ భవనాన్ని. అప్పటి పార్లమెంటు సభ్యుడు కామాక్షయ్యగారి కృషివల్ల ఈ భవనం మంజూరైందట. ఇన్నపల్లె వ్యక్తియ కామాక్షయ్యగారి స్వగ్రామం. వి. వెంకటసుబ్బారెడ్డి అనే రైతు స్థలం ఉచితంగా యిచ్చారట; ప్రభుత్వం 12వేల రూపాయలు మంజూరుచేసి భవనం కట్టించింది. 1981 ఏప్రిల్ 5తేదీన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటుచేసి, శిలాఫలకంకూడా సిద్ధంచేశారట. ఏకే ఎందువల్లనో అది ఆగిపోయింది. మళ్ళీ ఆనాటి నుంచి యిప్పటిదాకా అది అట్లాగే మూతపడివుంది. స్కూలు లేకపోతే పోయింది; గ్రామస్థులకు దొడ్డగానూ చేస్తూమని కొందరు గ్రామస్థులు ఆ ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకొంటున్నారు.

చక్కని సొంతభవనం వున్నా, స్కూలుమాత్రం పక్కనేవున్న దూరంలోని కమ్యూనిటీహాల్లోనే జరుగుతుంది. అంగట్లో అన్నీ వున్నాయి. అల్లునినోట్లో శనివుందంటారే- అట్లావుంది ఈస్కూలు పరిస్థితి!

### దాటలేని చిట్టగుంట కాలనీ

కావలి తాలూకా పాతచిట్టగుంటలో మూడేళ్ళకిందట వర్కాదువారు గిరిజనులకు స్థలాలిచ్చి, ఇళ్ళుకట్టుకోవడానికి డబ్బు యిస్తామని చెప్పారట. ఎంతచెప్పా ఏదీవ వారు కదా, అడిగనమాట తప్పుతారా అని పాపం ఆ గిరిజనులు శ్రమపడి, ఇళ్లు కట్టుకొన్నారట- కట్టుకున్న తర్వాత యిస్తారులెమ్మని. కానీ సర్కారువారు పిలుపుమేరకు వెంటపడుతున్నారని, తక్కువగా మొండిచెయ్యిచూపి, తమకు ఆంధ్ర హీనవర్గ సముద్ధరణను బట్టబయలు చేసుకొన్నారు.

ఇళ్ళకు డబ్బు యివ్వకపోతేపోయారు కనీసం ఊళ్లోకి రోడ్డయినా వేయాలి [illegible] అని గిరిజనులు గోడు పెట్టుకున్నారు ఇంతదాకా వాళ్ల రైతు ప్రయాణానికి స్థలంగుండా వస్తూపోతుంటే వారు; ఇప్పుడారైతులు కంచవిగించేయడంతో అవారి బండ్ ఆయిపోయింది ఇక మాకేదిదారి- అని గిరిజనులడిగే ప్రశ్నకు ప్రభువుల సమాధానంచెప్తారా?

### కావలి కబుర్లు

యజమానులు తమకు అన్యాయం చేస్తున్నారని పాల ఉద్యోగుల సంఘం వారు అతివల లేబర్ ఇన్స్‌పెక్టరుకు మొరపెట్టుకోగా, అయన పాలసూతిక దీని విచారించాల్సిందిపోయి, ఉద్యోగుల మీదనే [illegible] వద్యుల దాదాపు 200 మంది మొన్న ఆర్ డి. ఓ. కు ఫిర్యాదుచేశారు.

ఫిర్యాదుతోపాటు, తమకు యూనియన్ స్థాపించనివ్వమని ఒక కోరికకూడా [illegible] చేశారు. పాలఉద్యోగుల స్థితి దయనీయంగావుంది. వాళ్లమీద [illegible] లేదు!

o o o

కొమ్మిరవ నాడ్లలో ఇసనయ్యర్సు [illegible] అక్కడ్డాగాని కాపురాలు చేస్తున్నా [illegible] యింతదాకా పట్టాలివ్వలేదట! అదటుంచి; ఆ వార్డులోని ఎర్రగుంట [illegible] వీధిలో దీపాలువెయ్యలేదట. అదీ అటుంచి; అసలు సైడుకాల్వలేదు. అది అటుంచండి; సైడుకాల్వగాను కొమ్మి [illegible] రెండేళ్లక్రితం రు 2500 లు మంజూ [illegible] రైనా అవని అనుకున్నా పనులవేయలేదట.

అసలిప్ప అయింది. ఈ ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పండి చాలు కావలిలో మునిసిపాలిటీ అనేదొకటుండాంటే జీవితం సంవత్సరకాలంగా అమేల్కొని వుందా నిద్రపోతూందా కొమ్మిరవార్డు దుస్థితిగూర్చి, దోమల బాధనుగూర్చి ఎన్ని అర్జీలుపెట్టినా [illegible] దాఖలా అవుతున్నాయని సమకూ [illegible] యర అధ్యక్షుడు శ్రీ పి. పొంగరా [illegible] రాస్తున్నారు. అర్జీలతో లాభంలేదు. బాకాలెత్తుకోండి!

o o o

ఎస్. వి. యూనివర్సిటీ అంతర్ కళాశాల క్రీడోత్సవాలు 22, 23 తేదుల్లో జవహర్‌భారతిలో వేడుకగా జరిగాయి. 29 కళాశాలలకు చెందిన 215 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. తొలిరోజున కలెక్టరు కుమారి సుజాతారావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోటీల్లో నెల్లూరు వి.ఆర్. కాలేజి [illegible] సాధించింది. [illegible] విజేతగా వి. ఆర్. కాలేజి [illegible] కె. గోపాలకృష్ణ పొందారు. [illegible] టీమ్ చాంపియన్‌షిప్ కూడా వి. ఆర్. కాలేజికే వచ్చింది. విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రామకృష్ణ బహుమతులందజేశారు.

### పొంగూరు యువకులు

ఆత్మకూరు తాలూకా, పొంగూరులో 15 తేదీన శ్రీ పొత్తపల్లి [illegible] ఆధ్యక్షతన గ్రామయువకులు [illegible] చేశారు. యువజనసంఘం స్థాపించారు. దానికి శ్రీ ఎల్. ఐ. [illegible] అధ్యక్షుడుగా, శ్రీ వి. [illegible] ఉపాధ్యక్షుడుగా, ఎస్. వెం[illegible] సుబ్బయ్య కార్యనిర్వాహకుడుగా, వెంకటసుబ్బారెడ్డి కార్యదర్శిగా, [illegible] సహాయ కార్యదర్శిగా [illegible] కయ్యారు. కన్వీనర్లుగా పి. [illegible] బయ్య, ఎల్. నాగిరెడ్డి, వి. నాగరా[illegible] రావు, పి. చెన్నారెడ్డి, ఎస్. రఘు[illegible] మయ్య ఎన్నికయ్యారు.

జనం దండిగానే వున్నారు [illegible] కార్యక్రమాలేమిటో తెలియదు.

# మంత్రి యాత్ర

(5 పేజీ కొరవ)

తిరిగి అందరికీ దణ్ణంపెట్టి రావడమేకాక, దరఖాస్తులుకూడా స్వీకరించారట. అట్లా ఆ మూడురోజుల్లో దాదాపు 6 వేల అర్జీలు వచ్చాయని లెక్కవేశారు. ఇది ఏషియాడ్ రికార్డే!

ఇకపోతే మంత్రియాత్రలో శంకుస్థాపనలు జోరుగానే సాగాయి. 28 తేది కురుగొండవద్ద మామిడికాల్వ మీద రెండు లక్షలతో నిర్మించే వంతెనకు, 29 తేది సైదాపురంవద్ద 28 లక్షలతో కట్టబోయే మరొక వంతెనకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సైదాపురం బ్రిడ్జికి పునాదిరాయి వేయడానికి మూడేళ్ళు పట్టింది 1979 నవంబరులో సైదాపురంవాగులో ఘోరమైన ప్రమాదం జరిగినప్పటి నుంచి బ్రిడ్జి మాట చెప్తూనే వున్నారు. అది యిప్పటికి ప్రారంభమైంది; ఎప్పటికి పూర్తవుతుందో! తర్వాత వెంకటగిరి తాలూకా వక్కాలరిపాలెంలో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన. అక్కడి ప్రాథమిక కేంద్రాన్ని 14 లక్షల ఖర్చుతో ఆస్పత్రి చేస్తారట.

తర్వాత వెంకటగిరి, రాపూరురోడ్డుకో ఏర్పడ్డునున్న నాలుగు బ్రిడ్జిలకు మంత్రి పునాదిరాళ్ళు వేశారు అవి-వెలికల్లువాగు, లింగసముద్రం,తిమ్మాయపాలెం, చెర్వేరు చెరువులకు సంబంధించిన వంతెనలు. 18 లక్షలవుతుందట ఈ నాల్గింటికి! తర్వాత రాపూరు సభలోకూడా మంత్రి ప్రసంగించారు.

30 తేది వెంకటగిరిలో ఐదు లక్షలతో నిర్మించబోయే బస్‌స్టేషనుకు పునాదిరాయి వేశారు. తర్వాత 31 తేది గూడూరు ఆర్ టి.సి. బస్ స్టేషన్, బస్ డిపోలకు శంకుస్థాపన 30లక్షలట! తర్వాతపత్రికలవారితో మాట్లాడ్తూ,సోమశిల 1986 నాటికి పూర్తికాగలదని, ఈ సంవత్సరం ఎనిమిదిన్నరకోట్లు మంజూరు చేయబోతున్నామని మంత్రి చెప్పారు. పెన్నడెల్టా ఆధునికీకరణకూడా సోమశిలతో అంతర్భాగంగా జరుగుతుందని; అందుకు రెండుకోట్లు యిదివరకే మంజూరయ్యారని అయినవారు కృష్ణాపట్నం రేవు అభివృద్ధి వగైరా సమస్త సమస్యలు ప్రభుత్వం చక్కబెట్టగలదని హామీ యిచ్చారు.

తన నాలుగురోజుల పర్యటనలో మొత్తం పదకొండువేల దరఖాస్తులు వచ్చాయని మంత్రి చెప్పారు. వాట్ని ఆయాశాఖలకు పంపి, తగినచర్యలు తీసుకొనే ఏర్పాటు చేయగలమన్నారు.

గూడూరు ఎస్.కె ఆర్. కాలేజిలో సి.వి. కృష్ణయ్యగారు 40 వేలు ఖర్చుతో కట్టించి యిచ్చిన స్టూడెంట్స్ హోంకు మంత్రి రిబ్బను కత్తిరించారు; కళాశాల దాత పన్నపరెడ్డి కృష్ణారెడ్డిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఇవికాక కోట గిరిజనకాలనీలో ప్రాథమిక పాఠశాలాభవనానికి, విట్టేడులో ఆరోగ్య ఉపకేంద్రానికి, అప్పర్ ప్రయిమరీ స్కూలు భవనానికి మంత్రి రిబ్బన్లు కత్తిరించారు.

—ఇవీ శ్రీనివాసులురెడ్డిగారి యాత్రలో ప్రారంభోత్సవ, శంకుస్థాపనాది తంతులు. పోతే, సభలు ప్రసంగాలంటూరా-వాటికి లెక్కలేదు. సూళ్ళూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, వల్వేపల్లి నియోజకవర్గంలో అనేకప్రాంతాలు, బుచ్చి, మినగల్లు-అవీ యివని ఏమి? అడుగడుక్కా సభలే!

ఇదీ మంత్రిగారి తొలి జిల్లా యాత్రా విశేషాలు ఈ పర్యటనలో అభిమానులు అమరపులు యిచ్చే విందులు సన్మానాలను కాదనడం కష్టమే కావచ్చు ఐనా దానికి ఒక మండలంపుండాల కోపి. ఇది తొలిపర్యటన అని సరిపెట్టుకుని. పైసారికైనా ఈ అర్భాటాలకు మంత్రి స్వస్తిచెప్తారేమో చూద్దాం!

## డైరీ పోయింది

16-1-1983 తేది నెల్లూరు తిప్పరాజు వారి వీధి నుండి మూలాపేట హైస్కూలుకు, మధ్యాహ్నం సైకిలుపై వెళుతుండగా 1982 L. I. C. డైరి పడిపోయింది అందులో నాకు సంబంధించిన దొరు నెం. 20/322 మహాలక్ష్మమ్మ దేవాలయం వీధి, మూలాపేట యింటి కాగితము (1922 సం.–1945సం.) మునిసిపల్ ప్లాను. కరెంటు బిల్లు కార్డు ఉండినవి. దొరికినవారు నాకు చేర్చిన తగు బహుమతి ఇవ్వగలను.

ఎ. వెంకటేశ్వర్లు
(మధ్యకతివారి వీధికి ఎదురు యిల్లు)
16/68, తిప్పరాజువారి వీధి-నెల్లూరు.

## పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా తేగా 1-1-82 తేదిన, నాను తే 1-4-1982ది నుండి రిటైరు కావలసివట్లు మిగిలిన భాగస్తులకు నోటీసు యిచ్చి తే1-4-1982దిన రాగడ తే 12-9-1981 దిన వ్రాసు కున్న పార్ట్నర్‌షిప్పు డీడు షరతులు (8 & 9)ప్రకారము తే 1-4-1982న శ్రీ వెంకటేశ్వర ఆయిలు మిల్లు అను పేరు గల్గి విజయగోపాలపురం నవాబుపేటలో గల రిజిష్టరు ఫరమ్‌నుండి చలువాది సూర్యప్రకాశరావు కుమారుడగు చలువాది పోలిశెట్టి రిటైరు అయినందుకు రావలసిన రు. 53394-49లు అక్షరముల యాభై మూడువేల మూడువందల తొంభై నాలుగు రూపాయలు నలభై తొమ్మిది పైసలు తీసుకొని వదరు ఫరంవారికి రశీదు వ్రాసియిచ్చి వదరు 1-4-1982 తేదీ రిటైరు అయినారు అని తెలియజేయడమైనది.

చలువాది సూర్యప్రకాశరావు
కంటిన్యూయింగు భాగస్తులు
శ్రీ వెంకటేశ్వర ఆయిలు మిల్లు
విజయగోపాలపురం, నెల్లూరు-2

## ఇండ్ల ప్లాట్లు అమ్మకము

శ్రీ అలఘుమల్లారి కృష్ణస్వామివారి దేవస్థానము – మన్నారుపోలూరు
సూళ్ళూరుపేట తా., నెల్లూరుజిల్లా

సూళ్ళూరుపేట తాలూకా, మన్నారుపోలూరుగ్రామం శ్రీ స్వామివారి భూమిని మొత్తముగాగాని లేక 22 ప్లాట్లుగా (ప్లాటు 830అంకణములు మరియు మొత్తము విస్తీర్ణం య.1-77ట్లు)గాని 21-2-83 తేది సోమవారం ఉ 9-30 గం.కు గుంటూరు డిప్యూటీ కమిషనరువారి సమక్షమున దేవస్థానంవద్ద బహిరంగ వేలంలో అమ్మబడును.

వేలం ధరావతు మొత్తముపకయిన రు. 5000/-. ప్లాట్లయిన రు.1000/- చెల్లించి, పాటలో పాల్గొనవలెను. హెచ్చు పాటదారులు, పాటలఖరైన వెంటనేపాట మొత్తంలో సగవంతు పైకం చెల్లించవలెను. ఇతర వేలం షరతులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

గమనిక: పాటదారుల అభిప్రాయము మొత్తముగాగాని లేక ప్లాట్లుగాగానీ విక్రయించబడును. పాటదారులు ఒక రోజు ముందుగా స్థలమును చూడవలసినదిగా కోరుచున్నాము.

వి. జీవయ్య బి. ఎస్‌సి.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సూళ్ళూరుపేట.

## శివారెడ్డి పద్యాలు

### కాంగ్రెసు పాలన

ఆయమయింత వలుబడేళ్ళ కాంగ్రెసుపాల్న
అంతరించిపోయె యింతలోనె
ఆంధ్రరాష్ట్రమందు, అమాట అనుకుంటె
తలచుకుంటె గుండె తరుక్కుపోద్ది!

జీవకర్ర ఆంధ్ర జేజేలుపట్టింది
కాంగిరెసుకు, యింతకాలమునకు
తెలుగువాట యేట్లోకలిసింది వ్యక్తుంద
మరణ మిదిర తప్ప మందిగాడు!

ఎగువదిగువజేరి యేట్లాడుకుంటుంటె
పట్టుకుంటజాట్లు పదవికొరకు
ఏట్లాగలిసిపోక ఎన్నాళ్ళువుంటుంది
కాంగిరేసు, కిర్మ కట్టికుడిపె!

పనికిమాలివోర్ని ప్రతివాణ్ణి యెక్కిస్తె
అంకలమ్మ, జరిగెదంతగాక
ఏమొద్ది కాంగ్రెసెన్నాళ్ళు బ్రతకద్ది
నన్నిపోక దివికి సాగిపోక?

కత్తిలేని నన్నికాంగ్రేసువర్కర్ల
హత్యజేసినారు అడుగడుగు
మిగులువగుల వుంటె దిగజారిపోయ్యారు
బతైమంది ఎట్లా బ్రతుకుతారు!

వెరపల్లో మ్రగ్గిమ్రగ్గి
గురియె వురికంబములకు గుండ్లదెబ్బకూ
మెరమై తెచ్చిన కాంగ్రెసు
స్థిరవరాష్ట్రకయ్యె పెద్దపెక్కొల్పిందే!

అవసరంలమాకు అధికారమక్కర్ల
మంటెవాలు కాంగ్రెసుంటెవాలు
కన్నుమూసి మేము కడతేరిపోయెదాక
వోట్లుకాంగ్రెసోరు పూడెదాక!

పెద్దతలలు ఢిల్లిపీఠాన్ని దిగినన్ని
వద్దివాలుపాటు పదవిదీసి
తూలచెట్టి మునుపుటాల పూరూరొల్పి
తిరక్కపోతె వంక్ష తేరుకోదు!

### క్రొత్త రాజ్యం

అన్నియన్నిగాదు అభివృద్ధిపథకాలు
వార్త పత్రికల్లొనస్తె చదివ,
చెపితె చెప్పవచ్చు చెశేదికష్టమ్ము
యైన పేవిమాస్తు అరువెల్లు!

హైద్రబాదుకొత్త అన్నపరికీలిత్త,
రాజకీయజోష్యం రావ్యంచెత్త,
కావలిపై వెంట్నె కారబంపించండి
అంధ్రముఖ్యమంత్రి! అతిజరూరు!

### కాంగ్రేసు మీటింగు

కవికి విజయురాల కాంగ్రేసుమీటింగు
టౌనుహాల్లొ జవము వేవనేల,
మాజీరాష్ట్రమంత్రి మన జనార్దనరెడ్డి
ముఖ్యఅతిథి వాడి ముందుసీటు!

హాయిన తడవఎట్లా హోరపోటుబడ్డారు
తెలుగునాట తెలిసితెలియకుండ
తిరిగి కాంగిరేసు త్వరలోనె గద్దెక్కి
తిరుతుంది గట్టువేసతుంది!

## జనవాణి

(3 పేజీ తరువాయి)

యం. కొత్తప్రభుత్వం ఈ తారతమ్యాలను తొలగించి, మూడేళ్ళ సర్వీసుకోల్పోయినవారికి బోనస్‌రూపంలో కొంత ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాను.

దరువులపాళెం —వి.ఎస్. మణ్యం

### వితంతుగోడు

1973 కు ముందు రిటైరై, పాతికో పరకో ఆర్థికసహాయం, లేదా పెన్షను పొందుతూ చనిపోయిన ఉపాధ్యాయుల భార్యలకు 1981 ఏప్రిల్‌నుండి నెలకు రు 100 లు కుటుంబపెన్షను యివ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి సంవత్సరం దాటింది. ఆ ఉత్తర్వులో ఆర్థికసహాయం మాత్రం పొందుతుండిన ఉపాధ్యాయుల భార్యలకు డి. ఇ. ఓ గారే పెన్షను మంజూరు చేయవచ్చునని: తక్కినవారికి సిఫారసుచేసి ఎ. జి. ఆఫీసుకు పంపాలని సూచించారు.

ఆ ఉత్తర్వు ననుసరించి కావలినుండి కూడా పలువురు వయోవృద్ధులైన వితంతువులు నిర్ణీతపద్ధతిలో కావలి ఎస్. టి. ఓ, ద్వారా నెల్లూరు డి. ఇ. ఓకు దరఖాస్తులు పంపుకొన్నారు. కానీ నాలుగుమాసాలు గడిచినా పెన్షను మంజూరు కాలేదు. ఈలోగా వారిలో ఒకరిద్దరు చనిపోయారుకూడా! మిగిలినవారికైనా బ్రతికివుండగా పెన్షను వచ్చే ఆశ లేదా? డి. ఇ. ఓ ఆఫీసునుండి కాగితాలు కదలవా?

కావలి —ఒక వృద్ధ వితంతువు

### అవకతవకలుగా రైతులకు సాయం!

తుపానుకు నష్టపోయిన రైతాంగానికి ఆర్థికసహాయం అందజేస్తామన్నది ప్రభుత్వం. అందుకు అందరూ సంతోషించారు. కానీ సాయం అందజేయడంలో జరుగుతున్న లోపాలు, అవకతవకలు చూస్తుంటే, ప్రభుత్వం రైతుకు ద్రోహం చేస్తుందా అనకతప్పడంలేదు. రాపూరు తాలూకాలో నిమ్మరైతులు తుపానుకు బాగానష్టపోయారు. అతే వారికింతదాకా సరిగ్గా సహాయం అందలేదు. కొందరికిచ్చారు. కొందరికివ్వలేదు. నోరుండే వారేమో అదిరించో బెదిరించో దబ్బు రాబట్టుకున్నారు; నోరులేనివాడి పరిస్థితి అధోగతిగావుంది.

వాలుగేళ్లక్రితం అడంగులలోవున్న భూమినిబట్టి నిమ్మరైతులకు ధనసహాయం అందజేశారు. అంటే నాలుగేళ్ళనాడు పాగయిన నిమ్మతోటలకే యిచ్చేదు సాయం అన్నమాట. దీనివల్ల యిటీవల సాగుచేసిన నిమ్మతోటలు సాయానికి నోచుకోపోవడంతోపాటు, నాలుగేళ్ళక్రితంవుండి, ఇప్పుడులేని నిమ్మతోటలకు సాయం అందజేయడంకూడా జరిగింది! కొత్తగా నిమ్మవెట్టిన్నవేలేని రైతుకు సాయంఅంది, వున్నరైతుకు అందకపోవడం ఎంతఅన్యాయమో చూడండి!

కొన్నిచోట్ల గ్రామాధికారులు మురాతత్వాలతో వ్యవహరించడం, తమకు పరిపడని రైతులకు అన్యాయంచేయడం కూడా జరుగుతూంది! కొందరు రైతులు తమకు జరిగిన అన్యాయాన్నిగూర్చి కలెక్టరుకు తెలియజేసుకున్నారు. దీనిమీద సమగ్రవిచారణజరిపి, రైతులకు తగినసాయం సక్రమంగా అందుబాటుమ్మేట్లు చూడడం అధికారులకనీస కర్తవ్యం.

—మలిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి
గుండమోలు

## మేము-మీరు

(3వ పేజీ తరువాయి)

చూస్తున్నాము. అటువంటప్పుడు, పత్రికలు పోలీసు కథనాన్ని మాత్రం రాసి ఊరుకుంటే, అది సమగ్రమైన రిపోర్టింగ్ ఎట్లా కాగలదు? నేరానికి సంబంధించి ప్రజలలోవున్న అభిప్రాయాలు, వాటితోపాటు తాము స్వయంగ జరిపిన దర్యాప్తు వివరాలు అందచేయవలసిన బాధ్యత పత్రికల మీద వుంది. దీన్ని పత్రికలు తరచు విస్మరిస్తున్నాయి.

ఇంకొక విషయం- పోలీసుకు ఫిర్యాదు కాని నేరాలు ఎన్నికేసు? కంఖలో పోయినదే తీర్థంకాదన్నట్లు, పోలీసుకు ఫిర్యాదుచేయనిదే అదినేరంకానట్లు పత్రికలుంటున్నాయి, నేరాలఆరాలుతీయడంలో పోలీసుకెంత బాధ్యతవుందో, అంత బాధ్యతా పత్రికలమీదకూడా వుందని నా అభిప్రాయం. కాబట్టి ఆమాటేలని నేరాలకు పోలీసునేరాడు, పత్రికలమూ తప్పు పట్టడం తప్పుకాదేమో!

—'నేనే'

### సోమశిల- తప్పు ఎవరిది?

సోమశిల ప్రాజెక్టును గూర్చి మీ ప్రత్యేకవ్యాసం (21 తేది) చదివిన తర్వాత ఆక ఈ జిల్లాకు మోక్షం వుండా అనిపించక తప్పదు. మీరన్నట్లు సోమశిల యింత నత్తనడకలో సాగితే, ఈ శతాబ్దానికి కాదు వేగిరా, పైశతాబ్దంలోనైనా పూర్తిచేయగలమా అని సంశయం కల్గిసస్తోంది.

సోమశిల కోసం సభలు జరిపారు. మహాసభలు జరిపారు, రాయబారాలు వెళ్ళారు, రభసలు చేశాము. అదంతా గతచరిత్ర. 1973లో జలగం వెంగళరావుగారు సోమశిలకు శంకుస్థాపన చేయడంలో ఒక మహదని అయిపోయిందని జిల్లా వాసులు భావించినట్లున్నారు. కాకపోతే అప్పటప్పుడు సమగ్ర సోమశిల అంటూ వివాదాలు, వివాదాలు లేవడం, పునాదిలో నగుడు, సిమెంట్‌లో కల్తీ అంటూ పత్రికలకు ప్రకటనలివ్వడం తప్ప, ఇటీవలి రోజుల్లో మన జిల్లావాసులు సోమశిల ప్రగతిగూర్చి పట్టించుకోనేలేదు.

సోమశిలను ఒక వివాదంగా తమరాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నారేగాని, దాని నిర్మాణాన్నిగూర్చి వాసులలో చాలామందికి చిత్తశుద్ధిలేదు. నిర్మాణంలో లోపం జరిగితే, దాన్ని బహిర్గతం చేయడం తప్పకాదు. కానీ, దాంతోపాటు సోమశిలకు నిధులు మంజూరు ఏవిధంగావుంది అది ఎప్పటికి పూర్తవుతుంది - అన్న మాటకే పోలేదు మన వాసులు, నాయకులు, పత్రికలు. అది మన దురదృష్టం.

సోమశిల ఈ శతాబ్దంలో పూర్తికాకపోతే అ తప్పు ప్రభుత్వానిది మాత్రమే కాదు: దాన్ని సాధించకోలేని, దాన్ని గూర్చి పట్టించుకోనే పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఈ అలస్యానికి కారకులు. మీరు ఈ యథార్థపరిస్థితిని లోకానికి

## ఏరు

ఏరు ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో
ప్రవహిస్తూంది
గ్యాసకోల్పోయేవాడిలా

ఏరులేక వెర్రిగాడవలానే
జీవితం కూడా

పలినమై
శిలామయమైన ఏరులాగే
మనమూ ఆత్మ హోమల్లో
సంఘర్షణబెడార్లలో
సాగుతున్నాం.

—ఎస్. ఎ. రహూఫ్

వెల్లటించి జిల్లాకు మేలుచేశారు: బాధ్యత గల్గిన పత్రికగా మీ కర్తవ్యం నెరవేర్చారు. అప్పటికైనా మన నాయకులు, ప్రజాప్రతినిధులు సోమశిల సత్వర నిర్మాణంకోసం, అవసరమైన నిధుల కేటాయింపుకోసం పెద్దయెత్తున ఆందోళన జరపకపోతే జిల్లాకు అన్యాయం జరుగుతుంది.

కావలి —ఎం రామసుబ్బారెడ్డి

### కవుల ప్రభుభక్తి

కవుల ప్రభుభక్తి పరాయణతను గూర్చి (జనవరి 28) అనర్గళదాయకంగా రాశారు. ప్రభుభక్తి ప్రభుత్వానికే మీరు పరిమితం చేసినట్లుంది. శివారెడ్డి అయినా శ్రీమకవి అయినా, తమ నిరంకుశత్వం పాఠకుల శ్రోతలపైనేగాని, 'ప్రభువు' లపై కాదు. ఇవాళ ప్రభుత్వం దబ్బు, హోదా, ఆ స్తిత్వం కల్పించే అన్ని వర్గాలకు, సంస్థలకు, వ్యక్తులకు అన్వయించుకోవచ్చు సినిమాలకు ఏ రకమైన గీతాలు కావాలంటే వాటిని వ్రాసేది దబ్బుకోసమేనని శ్రీశ్రీ అన్నాడు.

అంతకూ మీ వ్యాసానికి కొనమెరుపు వదిలేశారు. శ్రీమన్నగారు రంగుమార్చినా, సీటు ఫిరాయించినా, కౌన్సిల్ బ్రతుకు తుందా? రామారావుగారు గరళం పోయడానికిసిద్ధంగానే ఉన్నట్లు కనబడుతూంది. శ్రీమన్నగారు దాన్ని పంటిపనిగా, ఆనాటి వేములవాడ భీమకవిలాగా మార్చగలరా? లేక 'కాకోయిన' భీమకవిలాగా "సహేంద్ర తక్ష కయస్య" అని ముఖ్యమంత్రి రామారావుగారు శ్రీమన్నగారితోసహా, కౌన్సిల్‌రద్దుకే ఓటేస్తారా? ప్రతంచెరదం మినహాయిస్తే ఫలం దక్కదు.

విజయవాడ —మహదేవన్

## పంచాంగం

ఫిబ్రవరి తిథులు

5 తేది శని అష్టమి సా. 5-12 గం.వ.
6 తేది ఆది నవమి సా. 5-37 గం.వ.
7 తేది సోమ దశమి సా. 6-40 గం.వ.
8తే. మంగళ ఏకాదశి రా. 8-18 గం.వ.
9 తే. బుధ ద్వాదశి రా. 10-14గం.వ.
10తే. గురు త్రయోదశి రా. 12-18గం.వ.
11 తే. శుక్ర చతుర్దశి రా. 2-32 గం.వ.
మహాశివరాత్రి

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


## షాపురూములు అమ్మబడును

నెల్లూరు టౌను జిల్లాకోర్టు సమీపమున అరవిందోనగర్‌లో 6 రేకులకొట్లు, 4 క్లాబుకొట్లు విడివిడిగాగాని, మొత్తముగాగాని విక్రయించబడును.

వివరములకు: ఫోన్ నెం. 5321, నెల్లూరు.

# బాలసుబ్రహ్మణ్యం కొత్తగాయకులను దెబ్బతీస్తున్నాడా?

హైదరాబాద్‌లో వంశీ ఆర్ట్ థియేటర్స్ అనే సంస్థ సాంస్కృతిక రంగంలో గత దశాబ్దంగా అనేక సత్కార్యాలు చేస్తూంది. 1980 నుంచి బర్కిలీ కంపెనీవారి సహకారంతో వంశీ - బర్కిలీ ఫిలిం ఎవార్డ్స్‌ను కూడా యిస్తూవస్తూంది. 1982 ... మందిని ఎన్నికచేశారు. వీరిలో చిరంజీవి, శరత్‌బాబు, లక్ష్మి, పూర్ణిమ, విజయనిర్మల, జంధ్యాల, గొల్లపూడి, రాళ్ళపల్లి, కృష్ణవేణి, పెండ్యాల, ఎస్.పి. బాలు, సుశీల, పి. నారాయణరెడ్డి, ఉత్తమ చిత్రనిర్మాత శరరేఖ వి. ఎల్. ఎశా. శాస్త్రి. కె. ఎస్. గోపీచంద్, నిర్మాత కె. రాఘవ, నూతనగాయకుడు ప్రకాశరావు, గాయని అనితారెడ్డి వున్నారు.

కాని వీరంతా వేదికను అలంకరించి వుంటే ... ఈ పందొమ్మిదిమందిలో చిరంజీవి మాత్రం బందువులెవరో మరణించినందు వల్ల మొగల్తూరు వెళ్ళవలసి వచ్చిందని ఉత్తరం రాసి పంపారు. మిగతావారు శరత్‌బాబు లక్ష్మి, జంధ్యాల, సుశీల రాలేదు, జవాబూలేదు. విజయనిర్మల తరపున ఆమె కుమారుడు నరేష్ వచ్చాడు. వీరందరికీ విద్యామంత్రి ఆనందగజపతి రాజు మెమెంటోలందించారు.

కార్యక్రమానికి ముందు వంశీవారు ఎప్పటిలాగే చలనచిత్ర ప్రముఖులను సన్మానించే పథకం క్రింద కమలాకర కామేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాలన్నీ ప్రారంభమయ్యే ముందు గంటన్నరసేపు పి రా పు రం మాధవపెద్ది సంగీత కార్యక్రమం జరిగింది. ఆ యిద్దరూ పాత సినిమాల్లోని పాటలు పాడుతుంటే అవాటి చిత్రాలు

## బ్రహ్మానందరావుకు వంశీ అవార్డు

1981నుంచి ఉత్తమఫిలిం జర్నలిస్ట్ ఎవార్డును కూడా వంశీవారు ప్రవేశపెట్టారు. 1982కి "దాసరి నారాయణరావు గోల్డ్ మెడల్"ను కొలను బ్రహ్మానందరావు తీసుకొన్నారు. దాసరి స్వయంగా ఈ సభకు వచ్చి ఈ సత్కారాన్ని చేశారు.

కళ్ళకు కట్టినట్టున్నాయి.

ఈ వేడుకల్లో ముఖ్యంగా చెప్పుకో దగింది బాలసుబ్రహ్మణ్యం చెప్పిన మాటలు! అంతకుముందు నూతన గాయకుడు ప్రకాశరావు మాట్లాడుతూ తనకు బాలసుబ్రహ్మణ్యంగారు ఎంతో ప్రోత్సాహాన్నిస్తున్నారని, ఒక చిత్రంలో ... తర్వాత, ఆ నిర్మాత తనకు బదులు ఎస్. పి. చేతనే మళ్ళీ ఆ పాటను పాడించాలని చూశారని కాని బాలసుబ్రహ్మణ్యంగారు మాత్రం దానికి అంగీకరించక ' ప్రకాశరావు పాట బాగానే పాడాడు. అలాగే ఉంచండి' అని సలహా యిచ్చి తనకు ప్రోత్సాహాన్నిస్తున్నారని అన్నాడు.

ఈ సభ కొచ్చి బాలసుబ్రహ్మణ్యం ప్రస్తావిస్తూ 'దేశంలోను, పరిశ్రమలోను నామీద ఒక అపవాదు ఉంది. బాలసుబ్రహ్మణ్యం అన్నిరకాల పాటలను పాడేస్తూ మరొకరికి అవకాశం ఇవ్వటం లేదని. కాని అది నిజంకాదని యిప్పుడు ప్రకాశరావు ఈ సభాముఖంగా చెప్పటం నాకెంతో ఆనందంగా ఉంది' అన్నాడు.

## బాలు మహేంద్ర కేసు

పూనా మెజిస్ట్రేట్ కోర్టులో దర్శకుడు బాలు మహేంద్రపై మోపబడిన ఫోర్జరీ చీటింగ్ కేసులో ఏప్రిల్ 17 తేదికి వాయిదాపడింది.

## సుధాకర్‌కు పెళ్లయినా తన యింటికి రావచ్చునంటూంది జయచిత్ర!

శివరంజని చిత్రంద్వారా పరిచయమైన హరిప్రసాద్, తమిళ చిత్రరంగంనుంచి తెలుగుచిత్రాల నటుడుగా మారిన తెలుగు వాడు సుధాకర్ వివాహాలు జనవరిలో జరిగాయి.

అందులో విశేషమేమంటే సుధాకర్ పెళ్ళి! అతను తమిళచిత్రాల్లో హీరోగా వున్నంతకాలం హీరోయిన్ రాధికను వివాహమాడ్తాడని పుకార్లు బయల్దేరాయి. ఇప్పుడు సుధాకర్ తెలుగుచిత్రాల్లో నటిస్తున్న జయచిత్రతో సింగపూర్‌లో నాటక ప్రదర్శనలకు వెళ్ళివచ్చినతర్వాత యిద్దరికీ సన్నిహితం ఎక్కువైంది. ఆ యిద్దరూ పెళ్ళిచేసుకుంటారనికూడా అనుకున్నారు. కాని అలాజరగకుండా సుధాకర్ జయంతి అనేఅమ్మాయిని పెళ్లాడాడు. ఇదేమిటి అని జయచిత్రనడిగితే అతనికి పెళ్ళయితేమాత్రం మాయింటికి రాకూడదా? అంటూంది.

-తరువాత 11 వ పేజీలో

# ప్రశ్నలు- జవాబులు

**ఎస్. మురళీకృష్ణారెడ్డి విడవలూరు**
దేశంలో ఎక్కువ పాటలు పాడిన గాయకుడెవరు?
• మహమ్మద్‌రఫీ

**ఎ. సుధీర్‌దేవ్ నెల్లూరు**
అక్కినేని వయసెంత?
• అరవై సంవత్సరాలు


**టి.కె.వి. బాబురాం సర్వాయ్‌పాలెం**
జెమినీగణేశన్‌కు భార్యలెందరు? సావిత్రి సంతతి ఎవరైనా చిత్రాల్లో నటిస్తున్నారా? అయితే ఎవరు?
• జెమినీగణేశన్‌కు హిందూధర్మ సిద్ధాంతంద్వారా వివాహం జరిగింది ఒక్క రైతోనే. సావిత్రిని ఆ భార్య అనుమతితోనే వివాహమాడాడు భార్యలుకాని వారి సంఖ్య చెప్పలేం. ఆయన స్వంత భార్య కూతురు ఒక తమిళ సినిమాలో నటించింది. కాని ఆ చిత్రం ఫ్లాప్‌కావటం వల్ల ఇక సినిమాల్లో నటించనని ఆమె అన్నది.

> ## ప్రశ్నలు
> ఈ క్రింది చిరునామాకు పంపండి
> Kolanu BramhanandaRao
> 20, Doraiswami Gramani Street,
> MADRAS-600026.

**సి. సుజాత కర్నూలు**
మన ముఖ్యమంత్రి ఎన్టీరామారావు గారికి పిల్లలెందరు?
• ఎన్.టి.ఆర్.కు ఆరుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు అని నాకు గుర్తు.

**రవివర్మ నెల్లూరు**
అక్కినేని ఇంకా యువపాత్రల్లో నటిస్తున్నాడేమిటి?
• ఆయన అభిమానులు అలాంటి పాత్రలనే కోరుతున్నారని ఆయన అంటారు.

**జె. వెంకటేశ్వరరావు వెన్నూరు**
తెలుగుచిత్రాల్లో హీరోయిన్‌గా ఎక్కువచిత్రాల్లో నటించిన తార ఎవరు? ఆమె నటించిన చిత్రాలెన్ని?
• ఎవరైనా నూరు చిత్రాలకు మించి నటించలేదు.






బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి-నెల్లూరు
ఫోన్ : 4212



నెల్లూరు అ॥ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 656/82

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు టౌన్ —వాది

Vs.

తేలూరు సుబ్బరామయ్య—వగైరా
4, 5వ ప్రతివాదులకు నోటీసు
D 4) కాంద్ర క్రిష్ణయ్య, S/o. వెంకయ్య.
D 5) కాంద్ర వెంకయ్య, S/o. ఆదెయ్య.
వేగూరు గ్రామం, కోవూరు తాలూకా, నెల్లూరు జిల్లా —ప్రతివాదులు

ఇందుమూలముగ మీకు తెలియజేయడమేమనగా పై నంబరు వాదికి రావలసిన బాకీ మొత్తము రూ. 586/- రాబట్టుకొనే నిమిత్తమై మీ మీద దావా వేయున్నారు. సదరు దావా నోటీసు నిమిత్తమై 21-2-83 తేదికి వాయిదా వేయబడి వున్నది. సదరు 21-2-83 తేదీన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల స్వయముగగాని, వకీలు ద్వారాగానీ తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరు కేసు మీ పరోక్షముగ తీర్మానింపబడును.

—యం. గోపాలరావు
వాది అడ్వకేటు



నెల్లూరు అడిషనల్ మోటారు యాక్సిడెంటు క్లెయిమ్స్ ట్రిబ్యునల్
O. P. No. 145/1981

గట్టు పెంచలయ్య —అప్లికెంటు

మరియు

2. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ —రెస్పాండెంటు

శ్రీ పి. వెంకటరత్నం S/o. వెంగయ్య రెడ్డి, వాన్ ఓనర్ పిడ్డగుంటపాళెం, నాయుడుపేట తాలూకా—

పై నెంబరు దావాలో M. V. Act. క్రింద నష్టపరిహారం కొరకు అప్లికెంటు దావా వేయగా మీకు నోటీసు కొరకు 10-2-83 తేదికి వాయిదా వేయబడి వున్నది. గాన ఆరోజు ఉదయం 10-30 గంటలకు మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

—పి. అమరేంద్రరెడ్డి
అప్లికెంటు అడ్వకేటు



జమీన్ రైతు చందా
సంవత్సరం చందా 40-00
ఆరునెలలకు „ 20-00


# ఇన్ని సౌకర్యాలున్న రేవు మరొకటిలేదని అందరూ అంటున్నారు- కానీ ఏమిలాభం?

...వగా జరుగుతుందేదని; ఐతే కొంతకాలానికి అది ఆగిపోయిందని దాస్పెల్ రాశాడు.

దాస్పెల్ ఒక్కడే కాదు; ఆతర్వాత కూడా చాలామంది రేవుగా కృష్ణాపట్నం ప్రాశస్త్యాన్ని, ప్రాముఖ్యాన్ని గుర్తించారు. 1897 నవంబరులో బకింగ్‌హాం కెనాల్‌కు సంబంధించిన రస్సెల్ అనే ఇంజినీరు ప్రభుత్వానికొక రిపోర్టు సమర్పిస్తూ, తూర్పు తీరంలో రేవుగా అభివృద్ధి చేయడానికి కృష్ణాపట్నాన్ని మించింది లేదన్నాడు. ఆయనమాటలు వినండి-

All the other conditions that make other rivers and river bars on the Coramandal coast shallow and unfit for navigation are not present in the case of the Khandleru river and the situation of its mouth and the consequent protection of the bar from the heavy surf action is in addition to the other two points above mentioned, probably the explanation why the river is a solitary exception to the general rule that all rivers on the Coramandal coast are encumbered with sands; are quite shallow and have no depth over their bars...The matter is of some interest and may some day be of importance; as the river offers great natural facilities for the construction of the harbour than any other river along the east coast known to writer of this history

కోరమాండల్ తీరంలోని నదులన్నిటికంటే ఈ కండ్లేరుని విధంగా నావికా యానానికి అనుకూలమైందని రస్సెల్ వివరించాడు. కృష్ణాపట్నంలోని సహజమైన వనరులదృష్ట్యా, ఈరోజు కాకపోయినా ఏనాటికైనా అదొక రేవుగా అభివృద్ధి కావడానికి అవకాశాలున్నాయనడానికి ఉపకరించేటువంటి నది తూర్పుతీర ప్రాంతంలో మరొకటేదీలేదనికూడా ఆయన స్పష్టంగా చెప్పాడు.

మరి ఇంతగొప్ప చరిత్రవున్న కృష్ణాపట్నాన్ని ఆస్ట్రేలియా నిపుణులు 'జాలర్ల స్వర్గం' గా అభివర్ణించడంలో ఆశ్చర్యమేమీ లేదుగానీ, ఇంత చేరువలో వున్న స్వర్గాన్ని మనం ఈనాటికీ అందుకొని అనుభవించలేకపోవడమే విచారకరం.

కనీసం చేపలరేవుగానైనా కృష్ణాపట్నాన్ని రూపొందించి వుండవచ్చు. 1960 లో ఎందుకో మత్స్యశాఖయులకి రేవుమీద కన్నుపడి, విపరీతంగా చేపలు పట్టించి లాభాలుగడించడమేకాక, అక్కడికక్కడే కాడ్ లివర్ ఆయిల్ కూడా తయారుచేయించారట. అప్పటి కార్యకలాపాలు చూస్తుంటే ఇక కృష్ణాపట్నానికి మహర్దశ పట్టినట్టే అనిపించింది. దాంతోపాటు 1961-62 లో మూడునౌకలు- లాంచీ, లాంగ్‌బై, జగదీశ్వరి- వచ్చి, తీరానికి దాదాపు మైలుదూరంలో నిలిచి ఇసుకరాయిని లోడ్‌చేసుకుపోయాయి. ఐతే ఆతర్వాత ఏవో యిబ్బందులవల్ల నౌకల రాకపోకలు రద్దుచేయాల్సి వచ్చిందట.

అప్పటినుంచి అదుగో యిదుగో అంటూనే వున్నారు. అరచేతి వైకుంఠం చూపుతూనే వున్నారు. 'ప్రజాసేవకుల'వలె వాయిదాలవల్లే శుష్కవాగ్దానాలు శుష్కహస్తాలు కాగా, 1973లో గవర్నర్ సలహాదారు హోదాలో జిల్లాకు వచ్చిపోయిన గిరీశ ఒక్కడే కృష్ణాపట్నాన్ని ఒకదరికిచేర్చాలని తాపత్రయపడ్డారు. ఆయన చొరవవల్ల కాబోలు, 1973 ఏప్రిల్‌లో షిప్పింగ్ శాఖకు చెందిన డెవలప్‌మెంట్ అడ్వయిజర్ బ్రిగేడియర్ ఒ.పి. వరూలానాయకత్వంలో ఒక కేంద్రబృందం కృష్ణాపట్నాన్ని సందర్శించి, ఐదవ పంచవర్షప్రణాళికలో ఈ రేవును అభివృద్ధి చేయడానికేమైనా అవకాశాలున్నాయేమో పరిశీలించి వెళ్లారు. వాళ్ళక్కడికి వచ్చేముందుగా హైదరాబాదులో గిరీశ తదితరులతో చర్చించి, కృష్ణాపట్నానికున్న సహజ వనరులకారణంగా దాన్ని మంచిరేవుగా రూపొందించవచ్చుననే అభిప్రాయానికొచ్చారట. చిన్న రేవుగానే కాక, చేపలరేవుగా కూడా దీన్ని అభివృద్ధిచేయవచ్చునని వారు అభిప్రాయపడ్డారట.

ఆటీవల ఎట్లాజరిగిందో తెలియదుకానీ బ్రిటిష్ ప్రభుత్వానికి కృష్ణాపట్నం రేవు అభివృద్ధిమీద శ్రద్ధ కల్గింది. కొన్నాళ్ళ క్రితం బ్రిటిష్‌ప్రభుత్వానికి చెందిన ఒక నిపుణుల బృందం కృష్ణాపట్నానికి వచ్చి, దాన్ని చేపలరేవుగా అభివృద్ధిచేసే అవకాశాలను పరిశీలించి వెళ్ళింది. తర్వాత దాదాపు రెండున్నరకోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారన్న మాటకూడా వినవచ్చింది. ఐతే తర్వాత ఏమైందో ఏమోగానీ, ఏమీ చలనం కనబడడంలేదు.

ఐతే పొత్తుగా ఏమీజరగలేదని అనడానికి లేదుగానీ, జరగాల్సినపని, జరగాల్సినంత వేగంగా జరగలేదని మాత్రం అనాలి; ఆటీవల కృష్ణాపట్నంరేవును దృష్టిలోపెట్టుకొని కొంతపని జరిగింది. బకింగ్‌హాం కాల్వకు బ్రిడ్జి కట్టడమైతేనేమి, రేవువద్దకు రోడ్డువేయడమైతేనేమి, పైకి గ్యార్డు, ట్రాన్సిట్ షెడ్లు, విద్యుదీకరణ వగైరాలు ఏర్పాటుచేశారు.

ఐతే [illegible] కావల్సింది [illegible] కాదు. [illegible] మాట్లాడుకోవడం కాదుగదా? కృష్ణాపట్నం రేవును అభివృద్ధి చేయాలంటే ముందు సాండ్‌బార్ తొలగించాలి. ఆ ఇసుకతిన్నెను లేకుండా చేస్తే, తర్వాత కాగలకార్యం గంధర్వులే తీరుస్తారన్నట్టు, పనులు సులువుగా అయిపోతాయి.

కండ్లేరు బంగాళాఖాతంలో కలిసే చోట వున్న ఈ ఇసుకతిన్నె మనకు తీరానికి కూడా బాగానే కనుపడుతుంది. అది లేకపోతే, కండ్లేరు నుండి సముద్రంలోకి రాకపోకలు నిరాటంకంగా జరిగిపోతాయి. సముద్రంలో పెద్దనౌకలు నిలిస్తే, రేవునుంచి కండ్లేరు ద్వారా చిన్న పడవలు వాటికి సరుకులు అందజేయడం, అందుకోవడం జరగాలి.

ఇసుకతిన్నె లేకుండా చేయాలంటే, అటూఇటూ రెండు ఎత్తయిన బండ గోడలు కట్టి, నీటిప్రవాహ పరిధిని పరిమితం చేయాలి. పరిధి ఎప్పుడైతే తగ్గుతుందో, అప్పుడు నీటిప్రవాహం- ఆ రెండుగోడలమధ్య - ఎక్కువవుతుంది; ప్రవాహం ఎక్కువైనప్పుడు ఇసుకతిన్నెలు వాటంతటవే కొట్టుకుపోతాయి. ఇసుకతిన్నెలవల్ల యిప్పుడక్కడ నీటిలోతు రెండుమూడడుగులకంటే ఎక్కువలేదట. పడవల రాకపోకలకు కనీసం ఎనిమిదడుగులలోతైనా వుండాలట.

ఈ ఇసుక తిన్నెలను తొలగించడానికి

కృష్ణాపట్నం - (4 పేజీ కొరవ)

1968లో పూనాకు చెందిన కేంద్ర జల విద్యుత్ పరిశోధనాకేంద్రాన్ని ప్రభుత్వం సలహా అడిగితే, వాళ్ళు పరిశీలనకు అవసరమైన సరంజామా అంతా కృష్ణాపట్నం పంపించారు. తర్వాత 1974లో షిప్పింగ్, ట్రాన్స్‌పోర్ట్‌శాఖకు చెందిన ఉన్నతోద్యోగులు కృష్ణాపట్నం వచ్చి సర్వే జరిపారు.

ఈలోగా కృష్ణాపట్నానికి ఫర్లాంగు దూరంలో దాదాపు ఐదులక్షల ఖర్చుతో 80 అడుగుల ఎత్తున ఒక లైట్‌హౌస్ కూడా నిర్మించారు. అది పదైదు మైళ్ళదాకా కనబడే లైట్‌హౌసట.

ఐదవ పంచవర్షప్రణాళికలో కృష్ణాపట్నాన్ని చేర్చి 50 లక్షలు కేటాయించారట. కేటాయింపు కాగితాల్లోనేగానీ, లక్ష్మీప్రసన్నం అయినట్టులేదు. అందువల్ల కృష్ణాపట్నం ఎక్కడుందో అక్కడే వుంది; అంగుళం అటూయిటూ కదల్లేదు.

నిజానికి కృష్ణాపట్నాన్ని రేవుగా అభివృద్ధి పరచడానికి కండ్లేరు ఎన్నోవిధాల ఉపకరిస్తుంది. 68 మైళ్ల ప్రవహించే ఈ నది. కృష్ణాపట్నం ముఖద్వారం నుంచి దాదాపు 21 మైళ్ల అటుపోటుకల్గి వుండటమే దాని ప్రత్యేకత. పైగా ముఖద్వారం ఎప్పుడూ ఎటువంటి మార్పులూ లేకుండా స్థిరంగా వుండడంకూడా గొప్ప విశేషమట. మరి యింత అవకాశం ఎదుటపెట్టుకొని, దాన్ని సద్వినియోగం చేసుకోలేకుండా వున్నామంటే, ఆనాడు గిరీశంగారు చెప్పినమాట అక్షరాలా నిజం కాదంటారా?

కృష్ణాపట్నం శాపగ్రస్తమైన అహల్య: దానికి జీవం కల్గించే రామపాదం ఎక్కడో ఎప్పుడో!

—గోపాలకృష్ణ

# రొట్టె పాలతో కడుపునిండుతుందా?

మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఒక ఉపాధ్యాయుని అభిప్రాయం అదైతే (4వ పేజీ), రొట్టెపాలు విషయంలో ఇంకొక టీచరు అభిప్రాయం చదవండి-

పిల్లలకు అన్నంబదులు రొట్టెపాలు సరఫరా చేసినందువల్ల ఉపాధ్యాయులకు కొంత శ్రమ తగ్గే మాట నిజమే అయినా, ఆ పథకం కూడా విజయవంతమవుతుందనే నమ్మకం మాకులేదు.

అన్నం బదులు రొట్టెపాలు ఇవ్వడం వల్ల పారిశుద్ధ్యం పాటించవచ్చని, అన్నం కంటే అది బలకరమని, వంట వార్పు బెడద తప్పిపోతుందనేది ప్రభుత్వ వుద్దేశ్యం. ఉపాధ్యాయులకు కొంతశ్రమ తగ్గితే తగ్గవచ్చుకాని తక్కిన ఆశయాలు నెరవేరవు. ప్రస్తుతం ఆస్పత్రులు వగైరాలకు కాంట్రాక్టు పద్ధతిలో రొట్టెలు సరఫరా చేస్తున్నారు. అవి సాధారణంగా ఎట్లా వుంటున్నదేది అందరికీ తెలుసు. లోపాయికారీతనాలు, కుంభకోణాలు కాంట్రాక్టు వ్యవహారాలలో అనివార్యమనేది తెలిసిందే. నాసిరకం వస్తువులతో తయారుగావడం, ఒకరోజుకే బూజుపట్టిపోవడం, అవి తినడానికి వుపయోగపడకపోవడం, తిన్నా అజీర్ణం [illegible] జరుగుతుంటుంది. పౌష్టికాహారం పేరుతో పసిపిల్లలకు ఇటువంటి ఆహారం ఇవ్వడం అభిలషణీయమా?

పాలు అన్నారు. అవి ఏపాలు? డెయిరీ వంటి సరఫరా సంస్థ యొక్క సహజమైన పాలా? లేక, పిండిపాలా? పిండిపాలైతే పిల్లలు త్రాగుతారనే నమ్మకం మాకులేదు. ఇది కొత్తదేమీకాదు. ఇదివరలో పాలపొడి సరఫరా చేసేవారు. పిల్లలకిస్తే పారబోసేవారు. అవి ఏదోవాసన వేసేవి. ఇప్పుడు మాత్రం అంతేగదా? పూర్వం పాలు కాచడానికి వసతివుండేదికాదు: పొయ్యిపెట్టేవాళ్ళుకాదు. ఇప్పుడు పొయ్యిమీదవేసి కాచి ఇస్తే త్రాగుతారేమో చూడాలి. ఏమైనా అనుమానమే. పూర్వం పాలపొడి చాల వరకు దుర్వినియోగమయ్యేది. ఎక్కువ భాగం సమితుల గోదాములనుండి పరారైతే, కొంత స్కూళ్ళనుండి అదృశ్యమయ్యేది. రొట్టెపాలు ప్రవేశపెడితే మళ్ళీ ఆ అధ్యాయం ప్రారంభమవుతుంది.

అసలు రొట్టెపాలతో కడుపునిండుతుందా అనే సందేహమూ లేకపోలేదు. ప్రభుత్వం పెట్టే కొలత అన్నం చాలదని

## మరొక టీచరు అభిప్రాయాలు

ఇంటికిపోయి మళ్ళీ తినివస్తున్నారు. అటువంటివారికి రొట్టెపాలు సంతృప్తి కల్గించవని సమగుతున్నారు. కొందరైతే సాయా? ఇంకొక ప్రమాదంకూడా వుంది. ఇంట్లోవారికి జ్వరము గిరమువచ్చి పత్యం వుంటే బళ్ళోయిచ్చే రొట్టెపాలు అమాంతం ఇంటికి చేరతాయి! రొట్టెపాలు కార్యక్రమంలో ఇన్నిసమస్యలు, ఇబ్బందులు వున్నాయి. వీటిని మరొకసారి ప్రభుత్వం పరిశీలించడం బాగుంటుంది.

అసలు మధ్యాహ్న భోజన పథకం ఎందుకు? అన్నపెట్టందే బడికిరామని ఎవరైనా మారాంచేశారా? అన్నం పెట్టించాలనిసల ఆదరంగా ఎవరైనా వస్తున్నారా? రాజకీయ నాయకులకు అన్నం పెడితే ఓట్లువస్తాయని భ్రమేకాని, దానివల్ల రాజకీయప్రయోజనం ఏమీలేదు. బాలబాలికలకు అన్నంబదులు నాణ్యమైన గుడ్డ ఇవ్వగలిగితే, వైద్యసౌకర్యం కల్పించగలిగితే, కుటుంబంలోని పెద్దలకు పనైనా కల్పించగలిగితే అది సార్థకంగా వుంటుంది; సత్ఫలితాలనిస్తుంది.

# జిల్లారాజకీయాలు
(1 పేజీ తరువాయి)

అక్కడా ప్రత్యక్షమైంది.

2 తేదీ శ్రీ కె.వి. సుబ్బారెడ్డి టవున్ హాలులో కాంగ్రెస్ అభిమానుల సమావేశం ఏర్పాటుచేశారు. హాలు కిటకిటలాడింది. అధికారం రోజుల్లో కాంగ్రెస్ వర్కర్ల సభ అంటే వచ్చేవారితో పోయేవారితో సందడిగా వుండేది. మొన్నటి సభలో వచ్చినవాడొక్కడు బయటకు పోలేదు: తపనా సాలు ఎక్కువైనా ప్రశాంతంగా విన్నారు. ఓటమి కారణమన్నట్లోకాని, కాంగ్రెస్ వాదుల్లోకాని విజ్ఞాపనలు, విర్వేశ్యత కలిగినటికూడా కనపడలేదు వరిగదా. భవిష్యత్తు ఆగాజనకమనే విశ్వాసం వారిలో గోచరించింది.

కాని కాంగ్రెస్ వర్కర్లసభ అంటే ఇట్లా కాదు; డెబ్బతిన్నా పాతపద్ధతి వదలలేదు. బహిరంగసభలాగా వుంటే, పత్రికల వాళ్లు ఇతరులు అందరూ హాజరైతే మనసువిప్పి ఏమి మాట్లాడుకుంటారు? ఆత్మవిమర్శ ఏమిచేసుకుంటారు? ఇకముందైనా వర్కర్ల సభను బహిరంగసభగా కాకుండా ఏర్పాటు చేయండి. నిర్మొగమోటంగా మాట్లాడుకోండి, దానివల్ల ప్రయోజనం వుంటుంది.

కె. వి. సుబ్బారెడ్డిగారు పాత సాంప్రదాయాన్ని వదలలేదు; పెద్దరుసుం[illegible] పెట్టలేదు: వేదికనిండా ఆసీనులైనవారి కంఠాలన్నిటినీ బరువైన దండలతో అలంకరించారు!

ం ం ం

మిత్రుడు ఎస్. వి. కృష్ణారెడ్డి (గూడూరు) మారాకని చెప్పాలి. అంత అనుభవజ్ఞుడు అది వునికమనుకుంటే మనకేమి విన్పించగలం? ఆయన మైకామైనస, పారిశ్రామిక నేత: ప్రభుత్వంతో మంచిగా వుండడం అవసరం. ఆయన పరిస్థితినిబట్టి మనం అర్థంచేసుకోవాలిగదా!

## సినిమా
(4వ పేజీ తరువాయి)

### అమితాబ్‌చే యూత్‌ఫెస్టివల్!

పూర్ణవ్యక్తిగ హాస్పిటలునుండి అమితాబ్ బచ్చన్ యిప్పుడు మళ్ళీ 'షోకు' వచ్చాడు. న్యూఢిల్లీలో జనవరి 27 తేదీన ఇంటర్నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభోత్సవం చేశారు. సోవియట్ కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో విదేశీయులకు చెందిన 200 మంది తెలిగేయిలాగా పంజా సుపదేశంనుంచి అనేక యువజన సమూహం ప్రతినిధులు పాల్గొన్నారు.

### ముగ్గురు ప్రముఖ హీరోలు!

హిందీ చిత్రరంగంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్న అమితాబ్ బచ్చన్, ధర్మేంద్ర, జితేంద్ర మద్రాసులోని ఆవియా[illegible] పెరాట్లలో కలుసుకున్నారు.

ఈ కలయికను ఏర్పాటుచేసింది రోజా మూవీస్‌వారు. రామచంద్రరావు దర్శకత్వం వహించిన కానీ హిందీ చిత్రం పిక్చర్‌జారీ చేయకంపు ఆ హోటల్లో ఏర్పాటుచేశారు. అమితాబ్ మెమెంటోలందిస్తే, ధర్మేంద్ర ముఖ్య అతిథి. జితేంద్ర ఆ చిత్రంలో హీరో!

రామచంద్రరావు ప్రతిభ ఉత్తరాదికి కూడా ప్రాకింది!

వెస్పా XE
(LOHIYA MACHINES LTD., KANPUR)

వెస్పా XE స్కూటరు బుకింగు జరుగుచున్నది. బుకింగ్ ఆఖరు తేది దగ్గరపడుతున్నది. త్వరపడండి.
అప్లికేషను ఫారము ఖరీదు రూ. 5/- లు మాత్రమే.

బుకింగ్ ఆఖరు తేదీ: 9-2-83

-: ఆథరైజ్‌డ్ రెప్రజెంటేటివ్ :-
షా ఆటో ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్,
రాష్ట్రపతిరోడ్ — సికిందరాబాదు-3.

అప్లికేషను ఫారములు దొరకు స్థలములు :
1. ఎస్. వెంకటేశ్వరరెడ్డి, రూప్సీ ఏజన్సీస్,
16/1040, హిగటోట, నెల్లూరు-524 001
ఫోన్: 4278.
2. సుధా మెడికల్స్
గూడూరు.
3. నరేంద్ర ఫెర్టిలైజర్స్
కావలి. ఫోన్: 1.
4. వజ్జా దశరథరామిరెడ్డి
సూళ్ళూరు. (సూళ్ళూరుపేట)
5. పంజాబ్ నేషనల్ బ్యాంకి పైన
ఒంగోలు. ఫోన్: 2532.

## నెల్లూరు ముచ్చట్లు
(6వ పేజీ తరువాయి)

విరాహారదీక్షకేగాక; వంతువారీ దీక్ష మంటి చేయడం.

జీతాలకు ప్రత్యేకంగా విధులు [illegible] ఏదో లోపముకుండల్ల ఈ ఆలస్యం జరిగినట్లుంది.

### కావలి లారీప్రమాదం-ముగ్గురు మరణం

కావలికి ఉత్తరంగా 4 కిలో మీటర్ల దూరంలో 30 తేదీ మధ్యాహ్నం కళ్ళ చెదిరిపోయే లారీప్రమాదం జరిగింది; [illegible] చెప్పలు.

ఇకలారీ ఒంగోలునుంచి వస్తూ వుందట; ఇంకొకటి ఒంగోలు వెళ్ళుతూందట. రెండూ రామిరెడ్డిగుంటవద్దకు వచ్చేసరికి ముచ్చట్లాడుకోదలచినట్లున్నాయి; ఒక్క తెలిసివేగంతో ఎదురై ఒకదాన్నొకటి కావలించుకోవడంతో డ్రయివర్లు కోదండరామిరెడ్డి, ఉదరా కొండయ్య విత్తువిత్తు అయిపోయారు; షేక్ మస్తాన్‌వలి అనే యింకొక ప్రయాణికుడుకూడా ప్రాణాలు వదిలాడు. గాయపడిన ఐదుగుర్ని నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్చారు.

లారీల్లో ప్రయాణీకుల్ని ఎక్కించి కట్టలేసిపోతున్నారేమిటి?

### గూడూరు గోల్మాల్?

గూడూరు మునిసిపల్ సిబ్బంది ఎల్. ఐ. సి. [illegible] ప్రీమియం గోల్మాల్ జరిగిందని గోల చేస్తున్నారు. మునిసిపల్ ఉద్యోగులు నెలనెలా తమ జీతంలో ఎల్. ఐ. సి. ప్రీమియం పట్టేస్తారట; అది మునిసిపలాఫీసుకానే జరుగుతుందట. తర్వాత ఆ డబ్బును ఎల్. ఐ. సి. కి వారివారి లెక్కలో జమ చేస్తారట. ఈపద్ధతి చాలాఏళ్ళుగా జరుగుతున్నా ఎక్కడా ఏ లోపంగా జరగలేదట.

ఐతే యటీవల దాదాపు ఒక సంవత్సరంగా మునిసిపల్ ఉద్యోగుల ఎల్. ఐ. సి. ప్రీమియం చెల్లించడంలేదట. కొందరు జీవన్ల అప్పుకోసం ఎల్. ఐ. సి. కి వెళ్ళినప్పుడు ఈ సమాచారం తెలియడంతో ఉద్యోగులలో అలజడి రేగింది. ఐతే యిప్పటికమీషనర్ శ్రీ వెంకటేశ్వరరావు వచ్చినప్పటినుంచి ప్రీమియంలు సక్రమంగా చెల్లిస్తున్నారట; ఆయనకు ముందు ఒక్క సంవత్సరం ప్రీమియం బకాయి అయ్యారట దాదాపు 150 మంది ఉద్యోగులవట అవి.

ఈలోపం ఎక్కడ ఎట్లా జరిగింది తెలియలేదు. తొందరపడి డబ్బు స్వాహా అనడానికీ లేదు; సంవత్సరంగా చెల్లించని డబ్బు స్వాహాకాకుండా వుంటుందనుకోడానికీ లేదు. ఎల్. ఐ. సి., మునిసిపల్ అధికారుల దర్యాప్తు చేస్తున్నారు; ఏమి తేల్తుందో చూద్దాం!

### టెలిఫోన్లు

ఆటోమేటిక్ పద్ధతి రావడం టెలిఫోన్ వినియోగదార్లకు కాపవిముక్తి అనుకున్నాము; ఆ దొంక వరప్రసాద మనుకున్నాము; కాని ఇదికూడా అధ్వాన్నంగానే తయారవుతున్నది. క్షణం చిత్తం క్షణం మాయ అన్నట్లు, ఫోన్ ఈక్షణంలో బాగుంటే మరుక్షణంలో చెడిపోతున్నది రోజుకు వాలుగుసార్లు రిపోర్టు చేయవలసి వస్తున్నది. టెలిఫోన్ వుండి లేనట్లే అని పిస్తున్నది.

5084 'జమీందారీ' ఫోను, వార పత్రికకేకాకుండా దినపత్రికకుకూడా అదే ఆధారం. రోజూ చెడిపోతున్నందువల్ల వార్తలు రావడానికి, ముఖ్యంగా హైదరాబాదు వార్తలందడానికి వీలులేకుండా పోతున్నది. దాని వల్లవడవలసి వస్తున్నది. టెలిఫోన్ అధికారులు ఈ దుస్థితిని గమనించి వారాపత్రికల విషయంలో నైనా ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాము.

### టౌనులో చోరీలు

గత 15 తేదీ రాత్రి 11 గంటల సమయంలో పీపుల్స్‌పాలీ క్లినిక్ డాక్టరు, శేషారెడ్డిగారి సతీమణి శ్రీమతి వింధ్యావతి ఆస్పత్రిలో విధోకేను చూసుకొని, వెంకట్రామాపురంలోని తన యింటికి వెళుతుండగా, అమెనెంట ఒక వ్యాన్‌మన్ కూడా వున్నాడట. వాళ్ళు యింకా వాకిలి గడపలో యింకా చేరుకుంటూండగా ఎవడో దొంగ వనిగెడుగాన్ని, అమె మెడలోని [illegible] ఉడాయించాడట.

సున్నాడురాత్రి శ్రీనివాస అగ్రహారం వాసి శ్రీ పులిం రమణారెడ్డి పనులుండంగా రెండోఆట సినిమాకువెళ్ళి తిరిగి యింటికి వచ్చి, తలుపు తీస్తుండగా, ఎవరో వెనకనేవచ్చి రమణారెడ్డి సుర దలు మెళ్ళోని మూడుసవర్ల గొలుసు తెంపుకొని పారిపోయాడట.

19 తేదీ మధ్యాహ్నం పత్తేఖాన్ పేటలో శ్రీ ఆరిగెల వీరరామయ్య యింటి తాళం పగలగొట్టి రూ 600 లు ఖరీదుచేసే సామాన్లు దోచుకపోయారట.. అప్పుడు యింట్లో లేరట.

టౌన్లో రక్షణ లోపు గాలేదు. ఇట్లా వదలిపోవాలంటే భయపడుతున్నారు.

### బంగారు నిధి

సర్వోదయ నిధికి గోపాలరెడ్డి నిధికి రాజేంద్ర శ్రీ ఎం. ని కృష్ణారెడ్డి (కన్స్ట్రక్షన్స్) రూ. 500; శ్రీ కాశం రమణారెడ్డి (మద్రాసు) రూ 116 లు. తలసరిగా యింగా సంపాదు. ధన్యవాదాలు.

ఇకకావల్సిన మొత్తం యింకా దూరంలో వుంది. విద్యావంతులైన అభిమానులు కాస్త మనసుంచితే అది నెరవేరడానికి ఎంతోకాలం పట్టదు.

### డెల్టా ఆధునికీకరణ

వంగం, నెల్లూరుడెల్టాలఆధునీకీకరణ విషయాన్ని గూర్చిచర్చించడానికి ఎస్. ఇ. శ్రీ సత్యనారాయణ 9,10 తేదుల్లో సమావేశం ఏర్పాటు చేశారు. రైతులు తమ అవసరాలు, సలహాలు ప్రాయగలిగితే, ఆ సమావేశం ముందు పెట్టవచ్చు. సమావేశానికి హాజరయ్యే కావలసిన్నవాళ్ళు తరలిరావలెను చెప్పండి!

### అధికారవర్గం

జాయింటుకలెక్టరు టి. పి. పాండురంగంగారికి మళ్ళీ బదలీ ఉత్తర్వులు వచ్చాయి; పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ సెక్రటరీగా హైదరాబాదుకు వేశారు. ఆయనస్థానంలో చిత్తూరునుండి శ్రీ ఏ. అప్పన్న నవేశారు.

పాండురంగంగారి ఈ బదలీ ఉత్తరువుకూడా అమలులోకి రాకపోవచ్చు.

ం ం ం

మన ఇ. ఎస్. ఐ. హాస్పిటల్ డాక్టరు శ్రీ టి. పట్టాభిరామరెడ్డికి, కోవూరుడాక్టరు శ్రీ టి. పేరారెడ్డికి డిప్యూటీ సివిల్ సర్జన్ ప్రమోషన్ లభించింది. ప్రమోషనుతో బదలీకూడా-పట్టాభిరామరెడ్డిని ఆదోనికి, పేరారెడ్డి నెల్లూరుకు.

ఇద్దరూ మంచివారు. వారికి మా అభినందనలు.

### కవిత్రయ జయంతులు

కవిత్రయ జయంతులు 11 తేదీనుండి 13 దాకా టౌన్‌హాల్లో జరుగుతాయి.

11 తేదీ నన్నయ జయంతిలో ప్రొద్దుటూరు ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకుడు శ్రీ ఎల్లంరాజు శ్రీనివాసరావు నన్నయ కవితాదక్షతనుగూర్చి, 12 తేదీ తిక్కన జయంతిలో మద్రాసు క్రిస్టియన్ కాలేజీ తెలుగుశాఖాధ్యక్షులు ప్రొఫె. రసు జి. లలిత తెలుగు రాటుప్రతిభను గూర్చి, 13 తేదీ ఎఱ్ఱన జయంతిలో వి. ఆర్. కాలేజి మాజీ పన్యాసకుడు శ్రీ వి. ఎస్. రాఘవరా తెలుగు కవితా ధారాకాలంమీద ప్రసంగించి, స్వర్గీయ తిక్కవరపు రామిరెడ్డిగారి స్మారక పన్యాసాలందుకొంటారు.

ది గూడూరు
## బాల్ బ్యాడ్మింటన్ క్లబ్
గూడూరు

పై కబ్ ఆధ్వర్యంలో మార్చి నెల 11, 12, 13 తేదులలో అఖిలభారత స్థాయిలో డబుల్స్ బాల్ బ్యాడ్మింటన్ [illegible] పాల్గొన దలచినవారు ఎంట్రీ రుసుము రు. 10/-లు తోటి, ఫిబ్రవరి 24 తేదీలోగా ది హనుమాన్‌సింగ్ 7/184 నారాయణమ్మవీధి, గూడూరుకు పంపవలెను.

అత్మకూరు డి. ము. కోర్టులో
E. P. 148/81
O. S. 258/80

తలపాక సుబ్బరాయుడు
—D. Hr./Plaintiff

తలపాక మహాలక్ష్మమ్మ
—J. Dr./Defendant

పై నెంబరున E. P. మొత్తమును రాబట్టుట కొరకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 28-2-83 పైకోర్టులో ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. పాట పాడదలచువారు పాల్గొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు డి. రి. అత్మకూరు స. రి. కోనసముద్రం గ్రామం స. నెం. 80, స. నెం. 21 (2), పూర్తి విస్తీర్ణం య. 4-64 ట్లు. ఆ సెంటు య. 2-50 తరగతి మెట్ట D. Hr. క్రయము రు. 2500/- లు అమినా క్రయం రు 7000/-. తూ. శాపా వెంగయ్య భూమి. ద. దాసరి సుబ్బయ్య, దాం కిం కిద్ద య్య భూమి స. తలపాక సుబ్బరాయుడు. ఉ. తలపాక వెంకటసుబ్బమ్మ వేసు వెంకట సుబ్బమ్మల భూమి.

—యస్. మహాదేవరెడ్డి,
డి. హెూ. అడ్వకేటు

అత్మకూరు డి. ము. కోర్టులో
ఇ. పి 87/81 ఓ. ఎస్. 58/80
State Bank of India - D. Hr.
1. మహీద్ గౌస్ మొహిద్దీన్ [illegible]
-J. Dr.

పై నెంబరున ఇ. పి. మొత్తము మరాబట్టుటకొరకు క్రిందిషెడ్యూలుదాఖలా ఆస్తిని పై కోర్టులో తే 28-2-83 ది ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. పాట పాడదలచిన వారు పాల్గొన వచ్చును.

షెడ్యూలు

నెల్లూరు డి. రి. అత్మకూరు స. రి. అనంతసాగరం గ్రామం-
స నెం. 792 సర్వే నెం. 224, పూర్తి విస్తీర్ణ య 2-98 సెంట్లు, అమ్మకం య 0-75 ట్లు, తరగతి- మాగాణి డి. హెూ. క్రయం- రూ 5000 లు. అమీనా క్రయం- 5600 లు.

తూర్పు-దక్షిణం- దేవళ్ళ కారణాల భూమి, పడమర- మహీద్ మీరా మొహిద్దీన్ భూమి, ఉత్తరము- కాలవ.

—యస్. మహాదేవరెడ్డి
డి. హెూ. అడ్వకేటు

అన్నిరకాల ప్రింటింగు పనులకు
కె. ఆర్. ప్రింటర్స్
దంతువారివీధి - నెల్లూరు

# రంగాగారి అనుభవాలు

(2 పేజి కారవ)

నా వేపు జవహర్లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ. మిగిలిన కొద్దిమంది వ్యక్తులు వారే గారు. ఫండమెంటల్ రైట్స్ బయటికి వచ్చాయి. పటేల్ బాబు. మీరు పోషకులు, నేను పోషిస్తున్న, ఇతరులను దీనికి తేవటానికి ప్రయత్నం చేస్తుంటే అలా రవాలిగాని కాంగ్రెస్ ఇండిపెండెన్స్ అని ఇప్పుడే ఎలా చేసే అగడని గంటసేపు వచ్చింది దానితో ఏకం అయినాము. ఫండమెంటల్ రైట్స్ యొక్క కథ యిది. తరువాత మహాత్మాగాంధీ పిలుపు ఇచ్చినప్పుడు 1931లో జైలుకు పోయాను. మూడు వ్యవహారాలలో నన్ను జైలులో పెట్టాలని బ్రిటిషు గవర్నమెంటు ప్రయత్నం చేసింది. గోదావరి, కృష్ణా జిల్లాలలో రైతుల సమర్థింపులని సత్యాగ్రహం చేయడం; జమీందారులను లొంగచేయాలని సత్యాగ్రహం చేయడం. బ్రిటిషు వారికి వ్యతిరేకంగా సత్యాగ్రహం చేయడం. ఈ మూడింటిమీద నన్ను జైలులో పెట్టాలని ప్రయత్నం చేశారు. చివరిలో పట్టుకున్నారు. జైలులో పెట్టారు; మహాత్మాగాంధీ రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ అయిపోయిన తరువాత బ్రిటిషు వారు మొండిచేసి రమన్నారు. కోపం వచ్చింది అందరికీ. మహాత్మాగాంధీని జైలులో పెట్టారు. ఆ సంగతి ప్రచారం చేశాను, అట్లా నేను కవి సమ్మేళనం కవుల, రైతుల, కూలీసంఘాలు పెట్టాను. పెట్టడం కష్టం అయిపోయింది. నాకు దొరికారు బ్రహ్మాండమైన కవీశ్వరులు రామానాయుడుగారు. "కలముతో మనకేమి లేదన్నా, కష్టించడమే కలము ఒక్కటే తెలుసుకోవన్నా".

ప్రశ్న: వెల్లూరు వెంకటరామనాయుడు గారేనా?

జవాబు: అవును. అట్లా దొరికారు. అయనచేత పద్యాలు, పాటలు వ్రాయించాము. జమీందారీలు పోగొట్టాలని అన్నాము. అప్పుడు మహాభక్తురాలు, మహా కవీశ్వరి పొణకా కనకమ్మ. ఆమె గారి యింటిలో పుట్టింది విన్న జమీందారులకు వ్యతిరేకంగా. ఆమె ఆస్తి అంతా పోయింది, రెండు మూడు లక్షల ఆస్తి అప్పట్లో.

భరద్వాజ: ఆమె గారు 1948 వరకు ఉన్నారు. నేను చూశానుకూడా.

ఆచార్యరంగా: ఆమె భారతీదేవిగారికి తల్లి రాజకీయంగా.

భరద్వాజ: ఆమె, ద్రోణంరాజు లక్ష్మీబాయిగారు. కలిసే పనిచేశారు.

ఆచార్యరంగా: పొణకా కనకమ్మగారికి కొంత చరిత్ర ఉన్నది. ఇక రామానాయుడు గారు కిరణం. "మాకొద్దీ జమీందారి హిందు. ఓ దేవా మాకొద్దీ జమీందారీ హిందు మా ప్రాణాలపైకొచ్చి మానాలు హరియించె, మాకొద్దీ జమీందారీహిందు" అని పాటకట్టారు. వ్యాజ్యాలవద్దు. ఎగురగొట్టాలి. ఈ జమీందారీలు అని అన్నాము. ఉద్యమం అట్లా సాగిస్తుకుంటూ పోయాము. స్వదేశీ సంస్థానాల ప్రజలను గురించి ప్రచారం చేశాం: కష్టపడి జీవించే జనాల బాధలు తీరాల్సినదే అన్నాం. ఒప్పుకున్నారు మహాత్మాగాంధీ గారు. అవరణలో [illegible] కూడా వచ్చింది.

ప్రశ్న: ఎటువంటి కార్యక్రమం ఆధారంగా పంచాయతీ రాజ్యం వస్తుందో తెలుగు మాటలు చెబుతారా?

జవాబు: నాకు ఏమిస్తావని దేశాన్ని అడగవద్దు. ఈ దేశానికి ఏమి చేస్తాను, ఏమి చేయగలను అనుకోవాలి అని ఒక కవీశ్వరుడు చెప్పారు. అది న్యాయమైన మాట. ఈ పేదలగతి ఏమికావాలి. వారి కష్టాలకు పరిష్కారమార్గాలు చూడాలి. యావన్మంది సుఖంగా వుండాలి అనే కోరిక పెట్టుకోవాలని చెప్పారు బుద్ధుడు. మహావీరుడూ చెప్పారు, జీసస్ క్రైస్తు చెప్పారు. మహాత్మాగాంధీ చెప్పారు. మీమే! అధికారం కావాలి. అది కాసం ఎవరికోసం? వారికొరకు అనుకోకూడదు, తన కొరకు అనుకోకూడదు. అందరికొరకు వారంతరికొరకు. వీరందరి కొరకు అనుకోవాలి. అందుకుగాను ఏమి చేయగలము? ఏమిచేశాము? అనే ప్రశ్నలు ఎవరికివారు వేసుకొని ఆలోచనచేస్తే ఈ దేశం బాగుపడడానికి అవకాశం వుంటుంది.

(ఆకాశవాణి హైదరాబాదు కేంద్ర సౌజన్యంతో)


## కర్నూలు ప్రిన్సిపల్ జడ్జి కోర్టులో

O. S. 60 of 80, E. P. 69 of 82

భూమారెడ్డిగారి శేషమ్మ పై. గా. వె ప్రొరు భూమా రంగారెడ్డి —వాది D. H. R.

1. బి. శేఖరరెడ్డి, 2. బి జనార్దనరెడ్డి. —ప్రతివాదు J. D. S.

ఈ వెంబరులో J. D. R. S. తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు పై కోర్టువారివల్ల 31-3-83 తేది ఉదయం 11 గం. పై కోర్టులో వేలం వేయబడును. అవసరమైనవారు పాడుకోవలెను.

—: షెడ్యూలు :—

నందికొట్కూరు తాలూకా, నందికొట్కూరు స. రి. లో చేరిన తర్తూరు గ్రామం పతివాద్లు తాలూకు ప్రతివాదుల స్వాధీన అనుభవంలో వుండే భూముల వివరం.

| S Nos. | S N S | A. C. | శిస్తు | H. C. | చేను పేరు |
|---|---|---|---|---|---|
| 1 | 434 | 7-00 | 13-72 | 2-833 | నంజ చేను |

యింనకు చెక్కుబంది: తూ. బి. కా. శాంతి భూమి, ప. కురువ శేషన్న భూమి ద. వట్టుదోవ, ఉ. బోకి జ గిరెడ్డి భూమి. అమానా మదింపు రు. 7000/-లు.

| S Nos. | S N S | A. C. | శిస్తు | H. C. | చేను పేరు |
|---|---|---|---|---|---|
| 2 | 536పూర్తి | 9-20 | 18-03 | 3-723 | పుంజ చేను |

అమానా మదింపు రు. 25,000/- లు

| S Nos. | S N S | A. C. | శిస్తు | H. C. | చేను పేరు |
|---|---|---|---|---|---|
| 3 | 582 ,, | 1-14 | 2-24 | 0-462 | తోట |

పూర్తి యింటుకు చెక్కుబంది: తూ. పి. వెంకట్రామిరెడ్డి భూమి. ప. బి. వెంకటరామిరెడ్డి భూమి., ఉ. పంతుల శేషిరెడ్డి, ద. రస్తా. అమానా మదింపు రు. 5000/- లు.

షరా: ఇతర వివరములు యేమైనా వున్నయెడల వాది అడ్వకేటు గారి ఆఫీసులోగాని లేక కోర్టులోగాని తెలుసుకొనవలెయును.

ఆర్. శ్రీనాథ్, వాది అడ్వకేటు.


## మాటకచేరి

(2వ పేజీకారవ)

సమున్నతమైన జ్ఞానవిజ్ఞానమని చెప్పాలి. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో సీనియర్ అధికారిగా ఆయన సాగించిన పురావస్తు పరిశోధనకు సంబంధించిన గ్రంథాలు, ప్రాచీన చారిత్రక ఆధారాలను ప్రకాశంలోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చరిత్రలో నిల్చిపోతుంది.

నాగార్జునకొండలో శిథిల చారిత్రక శకలాలను పోగుచేసి, ద్వీపక చారిత్రక క్షేత్రంగా రూపొందించిన ఘనత డాక్టర్ ఆర్. ఎస్. గారిది. ఆసియాఖండంలో ఆసియాఖండమంతటికీ ఒకే ఒక పురావస్తు ప్రదర్శనాశ్రయం (Island Museum) గా ప్రసిద్ధికెక్కిందంటే, అది ఆర్.ఎస్ కృషి ఫలితమేననాలి. శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు క్రింద మునిగిపోయే దేవాలయాలు ఇతర ప్రదేశాలను చారిత్రక దృష్టితో కాపాడడంలో ఆయన పడిన వేదన శ్రమ అందరికీ తెలుసు. చివరి రోజుల్లో గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయ పురావస్తు శాస్త్రజ్ఞుడుగా ఆయన నాగార్జున కొండలో బౌద్ధకేంద్ర స్థాపనకు ఆయన పడిన తపన, చేసిన తపస్సు ఆయన శిష్యవర్గం ఏనాటికీ మరువలేనిది.

గురువుగారిమీద ఆ గురికోనే వాళ్ళు ఈ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పరచడానికి పూనుకొన్నట్లున్నారు. దానికి ఆర్. ఎస్. గారి సొంత లైబ్రరీనే కాక, గుంటూరులోని సొంతయింట్లో కొంతభాగాన్నికూడా తాత్కాలికంగా ఆయన కుమారులిచ్చారు: అక్కడే ప్రారంభించారి కేంద్రాన్ని- డిసెంబరు 19 తేదీన.

ఇదొక చిన్నప్రయత్నమే అయినా, లక్ష్యం మాత్రం పెద్దదిగానేవుంది. చరిత్ర పరిశోధనకు దీపాక గొప్పకేంద్రంగా, పరిశోధకులకొక ఆ [illegible] ఉత్సాహాన్ని యిచ్చేసంస్థగా రూపొందించాలని నిర్వాహకులనుకొంటున్నారు. భారతదేశ చరిత్ర, సంస్కృతి, పురాపరిశోధనాదుల మీద స్మారకోపన్యాసాలు యేర్పాటు చేయడమే కాక, గ్రంథప్రచురణకూడా చేపట్టాలని, పురావస్తు సంపదను సేకరించాలని, ఇంకా ఎన్నెన్నో పథకాలను చేపట్టాలని ఈ కేంద్రం ఆశిస్తోంది. దీన్ని నిర్వహించడానికొక ట్రస్టుబోర్డును నియమించారు; దానికి డాక్టర్ ఓగంటి రామచంద్రయ్య అధ్యక్షుడు, ఎస్. ఎస్. కృష్ణమూర్తి, డాక్టర్ వి. వి. వీరబ్రహ్మశాస్త్రి, ఆర్. రామమూర్తి ఉపాధ్యక్షులు డాక్టర్ ఆ. శే. శర్మ కార్యదర్శి. సంవత్సరానికి రు. 30 లు కట్టినవారెవరైనా యిందులో సభ్యులు కావచ్చునట.

దాంతోపాటు డాక్టర్ టి. వి. మహాలింగం అధ్యక్షతన ఒక అకడమిక్ కౌన్సిల్‌కూడా ఏర్పాటైంది: అందులో ఢిల్లీ, బెనారస్, కలకత్తా, ధార్వార్, పూనా, నాగపూర్, మైసూర్, మద్రాసు వగైరా విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రసిద్ధ చరిత్రకారులందరూ ఉన్నారు.

మ[illegible]గారి పేరుమీదుగా ప్రారంభమైన ఈ చిన్నసంస్థ, ఆయ మాదిర్నే 'అంతింతై' అన్నట్లు ఎదిగి పెరిగి, చారిత్రక పరిశోధనారంగంలో ఉన్నతమైన స్థానాన్ని అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

o o o

ఎలక్షన్లలో జ్యోతిష్కులకు మంచి గిరాకీ వుండడం మామూలేకానీ, మరి ఈ సారి తెల్గువాళ్ళ డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రి అవుతారా కాదా, అంతటి రాజయోగం ఆయనకుందా లేదా అని జాతకాలు పరిశీలించడం జోరుగానే సాగింది ఎన్నికలలో. చిలకజోస్యాలు, హస్తసాముద్రికాల మాటకేమొచ్చిందిగానీ, ఇరానిండా ఆంగ్లము దిన, వార పత్రికలు కూడా ఈ దగుల్బాజీ జోస్యాలకు దిగజారడం ఆశ్చర్యం కల్గించింది.

మొన్నొకరోజున ఈ పత్రికల భావదారిద్ర్యాన్ని, మూఢవిశ్వాసాలను గూర్చి చెప్పుకుంటూవుంటే, ఇంతలో ఒకమిత్రుడు 1978 జూలైనాటి 'బుజ్జాయి' అనే చిన్న పిల్లలపత్రికతెచ్చి, అందులోని ఒక చిన్న కార్టూను చూపించాడు.

ఒక టీచరు పిల్లవాడ్ని అడుగుతాడు- "ఒరేయ్ రామూ! తమిళనాడు ముఖ్యమంత్రి ఎవర్రా?" అని. "ఎం.జి.ఆర్." అని జవాబు చెప్తాడు రాము. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవర్రా?" అని టీచరు ప్రశ్నిస్తాడు. "ఎన్.టి.ఆర్." అని ఠకీమని జవాబిస్తాడు రాము.

మీసాలు మెలివేసే జ్యోతిష్కులు గూడ చెప్పలేనంత కచ్చితంగా చెప్పిన ఈ కార్టూను ఎంతో గొప్పది- అవునంటారా కాదంటారా?

—గోపి

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కారవ)

చైతన్యవంతమైన ఆయన నాయకత్వం ప్రాణంపోసుకుంటుంది. పార్టీని పటిష్టం చేయడానికి, తెలుగుదేశంపార్టీని ఎదుర్కోడానికి, పార్టీని పునరుజ్జీవింపచేయడానికి ఎంతో బాగుంటుందని కాంగ్రెస్ కావన పక్షాల్లోకూడా అనేకమంది అభిప్రాయపడుతున్నారు. కాని ఆ అవకాశాలు కనబడ్డంలేదు.

ఆ మధ్య ఎన్టీఆర్‌తో విందుసమావేశాలు జరిగాయి; రాజకీయవర్గాలలో దాని వల్ల అనుమానాలుకూడా ఏర్పడ్డాయి. కాని ఎన్టీఆర్‌తో ఆయన ఏవిధంగా చేతులు కలుపుతాడు? తెలుగుదేశంలో చేరినందువల్ల రాజకీయంగా ఆయనకు కలిగేలాభమేమిటి? ఎన్టీఆర్ నాయకత్వాన్ని స్వీకరించటాని అంతపెద్ద నాయకుడైన చెన్నారెడ్డికి చిన్నతనంకాదా? ఎన్టీఆర్ నిరంకుశుడు; చెన్నారెడ్డి కలవంటని రాజకీయ నాయకుడు. ఇద్దరికీ పొత్తెక్కడ కుదురుతుంది? కాంబట్టే ఎన్టీఆర్‌తో చెన్నారెడ్డి ఏవిధంగానూ సర్దుకోలేరని రాజకీయ పరిశీలకుల విశ్వాసాభిప్రాయం.

ఇక కాంగ్రెస్ పార్టీ చీలి, బలహీనపడి వుంది, తనవర్గానికి నాయకత్వం వహించాలి. లేకుంటే కొత్తగా యింకొక స్వంత పార్టీనైనా పెట్టుకోవాలి. ప్రస్తుతం చెన్నారెడ్డికి కాంగ్రెస్ కావనపక్షాల్లో ఆదరణ ఉంటుందని అంచనా. వారందరూ ఒకవర్గమే. చెన్నారెడ్డిని అనుసరించటానికి సిద్ధపడేవారు వదంతులు లేకపోలేదు, స్వంతపార్టీ పెట్టడం, అది బలాన్ని పుంజుకోవడం ఈ వాతావరణంలో ఎంతవరకు సాధ్యమోనన్న అనుమానాలు లేకపోలేదు.

ఏమైనా చెన్నారెడ్డిగారు తొందరపడరు. హైదరాబాదుకు చేరిన తర్వాత కాని తన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకోరు. అవిర్భయుడుగా కావాల్సిదే స్వతంత్రంగా తీసుకోను. తన అనుయాయులు, అభిమానులందరినీ చేర్చి వారితో చర్చలు జరిపి ఒక అభిప్రాయానికి వస్తారు. 1978 లో కూడా ఆయన అవిధంగానే చేశారు.


ఏ విద్యార్హత లేకపోయినా

**B. A., B. Com.,**

20 సం. వయస్సు పూర్తయివున్నట్లయితే

ఆంధ్రా యూనివర్సిటి Entrance వ్రాసి B. A./B. Com. కు appear కావచ్చును. పోస్టల్ కోచింగ్ కలదు.

చేరుటకు ఆఖరు తేది 10-3-1983

Estd. : 1970. Phone: 4843.

**Raju Tutorials**

Opp. Fish Market, Big Bazaar, NELLORE-1.

మెటీరియల్ సప్లయితో, అనుభవజ్ఞులైన లెక్చరర్లతో

**M. B., B. S., and B. E./B. Tech.**

ENTRANCE COACHING CLASSES FOR 1983

Will be Started soon after

INTER PUBLIC EXAMINATIONS.

ADMISSIONS FROM 1-3-1983

Contact for Details :

M. S. RAJU, M. A. Litt. Correspondent.

K. P. RAJU, Principal.